సాక్షి 24|7

వైఎస్‌ఆర్ జిల్లా

బుధవారం 30-8-2017

వితనం సాగు చేస్తున్న రైతులు



జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు

- ✔ సాగైన పంటలకు ఊపిరి పోసిన వానలు
- ✔ ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతన్నల దృష్టి

ఆశల మోసులు

జిల్లాలో వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. పొలాలు పదునెక్కాయి. ప్రధాన పంటల సాగు సమయం మీరిపోయినా, మిగతా పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం ఉందని వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీంతో కొన్ని ప్రాంతాల్లోని అన్నదాతలు అలసంద, పెసర, మినుము, ఉలవ, అనస, జొన్న పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ సీజన్‌లో ఈనెల చివరి వారంలో వర్షాలు ఓ మోస్తరుగా కురిశాయి. ఆగస్టు నెలలో 114 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, దానిని అధిగమించి 120.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో పంటలు వేసుకోవడానికి భూములు పదునెక్కాయి. రైతులు సాగుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది కూడా కరువు పరిస్థితులు తాండవిస్తున్నాయనుకున్న తరుణంలో వర్షాలు కురవడంతో రైతుల ఆశలకు మోసులొచ్చాయి.

కడప అగ్రికల్చర్:

జిల్లా అంతటా పంటల సాగుకు సీజన్ చివరి దశలో వర్షాలు కురిశాయి. దీంతో పంటల సాగుకు అవకాశం కలిసొచ్చింది. అయితే ప్రధాన పంటల సాగుకు అదను మీరిపోవడంతో రైతులు వాటి జోలికి వెళ్లలేదు. జిల్లాలో 1,36,6723 హెక్టార్లకుగాను, అన్ని పంటలు కలిపి 60,335 హెక్టార్లలో సాగయ్యాయి.ఇందులో ప్రధాన పంట వేరుశనగ 36,575 హెక్టార్లకుగాను 21,650 హెక్టార్లలో సాగు చేశారు. వేరుశనగ సాగు చేయగా మిగిలిపోయిన 14,925 హెక్టార్లలో ఇప్పుడు ప్రత్యామ్నాయ పంటలైన మినుము, పెసర, అలసంద, ఉలవల సాగుపై అన్నదాతలు దృష్టి సారించారు. జిల్లా వ్యవసాయశాఖ విత్తనాలను పంపిణీకి ప్రణాళికలు తయారు చేశారు. జిల్లాలోని 18 మండలాలకే ఈ విత్తనాలను పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేశారు. కారణమేమంటే

- మిగతా 10లో▶



టి.ఈశ్వరయ్య



కనకదుర్గయ్య


అట్లూరు, తొండూరు తహసీల్దార్లపై

సస్పెన్షన్ వేటు

కడప సెవెన్‌రోడ్స్ :

ప్రభుత్వ భూములను ఆన్‌లైన్‌లో ఇతరుల పేరిట అక్రమంగా బదలాయించినందుకు అట్లూరు మండల తహసీల్దార్ టి.ఈశ్వరయ్య, తొండూరు మండల తహసీల్దార్ కనకదుర్గయ్యలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ టి.బాబూరావు నాయుడు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అట్లూరు తహసీల్దార్ ఈశ్వరయ్య పాట్ భూములను ఆన్‌లైన్‌లో ఇతరులకు అక్రమంగా బదిలీ చేశారు. ఈ విషయంపై 'సాక్షి'లో కథనాలు సైతం వెలువడ్డాయి. తొండూరు

- మిగతా 10లో▶



చిత్రావతి నదిలో ఇలాంటి ఆక్రమణలు ఎన్నో!

ఎక్కడచూసినా ఆక్రమణలే

- ✦ కుదించుకుపోతున్న నది
- ✦ నోటీసులతోనే సరిపెడుతున్న అధికారులు

చిత్రావతి ఛిద్రం..!

చిత్రావతిలో ఆక్రమించిన ఎకరాలు	160-200
అధికారులు నోటీసులు జారీ చేసిన వారి సంఖ్య	42
నదీ పరివాహక ప్రాంతంఉండే జిల్లాలు	02
అనుమతి లేని బోర్లు	500-700

సాక్షి, కడప :అగ్గిపుల్ల..కుక్కపిల్ల..సబ్బుబిళ్ల..కాదేది కవితకనర్హం అన్నారు మహాకవి శ్రీశ్రీ. వాగైనా..వంకైనా..పొలమైనా...చివరకు నదైనా కబ్జాకు కాదు అనర్హం అంటున్నారు ఆక్రమణదారులు. మొదట పొలాల తరహాలో సాగు చేయడం, తర్వాత ఆక్రమించుకుని

- మిగతా 10లో▶

ప్రమాదపుటంచున తెలుగుభాష



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్

- 2లో

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు



పాలెంగొల్లపల్లెలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

- 6లో

52 ఉప ఎన్నికల్లో ఓడిన

బాబు పార్టీని మూశాడా

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్ :

ఒక్క ఉప ఎన్నికలో ఓటమి చెందామని వైఎస్సార్‌సీపీని మూసేయాలని టీడీపీ నాయకులు అవాకులు, చెవాకులు మాట్లాడటం సబబేనా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. 2009 నుంచి 2014 వరకు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో 52 ఉప ఎన్నికలు జరగ్గా ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ ఒక్క సీటు కూడా గెలవకపోగా సగం స్థానాల్లో డిపాజిట్లు రాలేదన్నారు. అంతటితో చంద్రబాబు పార్టీని ఏమైనా మూసేశారా అని ప్రశ్నించారు. 2014లో తిరిగి టీడీపీ అధికారంలోకి వచ్చింద న్నారు. 1999 నుంచి 2004 వరకు టీడీపీ అధికారంలో ఉందన్నారు. 2004లో జరిగిన సాధారణ ఎన్నికల్లో 294 సీట్లకు కేవలం టీడీపీ 47 స్టీలకే పరిమితమైందని వివరించారు. 16 శాతం గెలిచినట్లు చరిత్ర చెబు తున్నా సాక్ష్యాలు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి అంగీకరిస్తున్నామని అన్నారు.గెలుపొందిన భూమా బ్రహ్మానందరెడ్డికి ఎమ్మెల్యే శుభా కాంక్షలు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించిన ఎన్నికల కమిషన్, అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి మా పార్టీకి ఓట్లు వేసిన 70 వేల మంది ఓటరు మహాశయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా పార్టీకి ఓటు వేయాలనే కుతూహలం కొన్ని వేల మందికి ఉన్నా ప్రత్యేక కారణాల చేత వేయలేకపోయిన అభిమాన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం మొదలు వరుస ఓటములతో అల్లాడుతున్న వరద వరకు మాట్లాడిన మాటలు చూస్తే ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వ్యక్తుల్లా ఈ ఎన్నిక నూటికి నూరు శాతం ప్రజాస్వామ్యబద్ధంగా జరిగినట్లు చెబుతున్నారని అన్నారు. వీరికి ప్రజాస్వామ్యం అనే పదం ఉచ్చరించడానికి అర్హత లేదన్నారు. ఎన్నికలో గెలవడానికి విపరీతమైన డబ్బు, సానుభూతి, అభివృద్ధి అనే పేరుతో వారు చేసిన బ్లాక్‌మెయిల్ వల్ల 16 శాతం వ్యత్యాసంతో వారు గెలిచారని పేర్కొన్నారు. ఎన్నికలో గెలుపొందారే కానీ ప్రజల హృదయాలను బాబు గెలవలేకపోయారన్నారు. ఈ ఉప ఎన్నిక అంత ప్రాధాన్యత అంశం కాదని, ఒక్క ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ ఓడితేనే పార్టీ మూసేయాలని అనడం సబబు కాదన్నారు. మునుపెన్నడూ ఏ రాజకీయ పార్టీ విధంగా ఓటమి చెందలేదా అని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

వరద మాటలు సరికాదు

వరదరాజులరెడ్డి పార్టీని మూసేయాలని మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్సీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వృద్ధుడు, కాటికి కాళ్లు చాచిన 75 ఏళ్ల వయసున్న వరద మాట్లాడే మాటలు కాదన్నారు ఈ వయసులో కూడా మరొక్క చాన్స్ అంటూ వరద అందరి వద్దకు వెళ్లడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.175 స్థానాల్లో 120 స్థానాలు గెలుపును కూడగట్టుకునే సత్తా ఉన్న మా పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి 49 సంవత్సరాల యువకుడని, ప్రజా అభిమానం ఉన్న వ్యక్తి అని అన్నారు. 67 సీట్లు గెలిచి దీటైన ప్రతిపక్షంగా ఉన్న మమ్మల్ని అపహాస్యంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో సామాన్య కార్యకర్త నుంచి జగన్ వరకు ఎవరూ నిరాశ, కలత చెందలేదన్నారు. యుద్ధంలో సైనికుడు ఓటమిని చూసి బెదరడని, మరో యుద్ధం కోసం ఎదురు చూస్తాడన్నారు. సమావేశంలో వైఎసార్‌సీపీ పట్టణాధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్, వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు షేక్షావలి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు బీఎస్ఆర్, జిల్లా అధికార ప్రతినిధి వెల్లాల భాస్కర్ పాల్గొన్నారు.

మహిళలకు పసుపు, కుంకుమల పంపిణీ

కడప కల్చరల్ : స్థానిక విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా భక్తులకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రత్యేకించి అమ్మవారి ఉపవాస దీక్షలో ఉన్న మహిళా భక్తులకు పూజలో ఉంచిన పసుపు, కుంకుమలు, ప్రసాదాన్ని ఆలయ వ్యవస్థాపకులు సుధా మల్లికార్జున చేతుల ద్వారా అందుజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ నటుల పేరిట సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. పవన్ కల్యాణ్ జన్మదిన సందర్భంగా వారం రోజులపాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రోత్సాహనీయమన్నారు. జనసేన సేవాదళ్ నాయకులు పి.రంజిత్‌కుమార్, మాజీ పీపీ గుర్రప్ప, పవన్‌కల్యాణ్ అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమను స్థాపించాలి

కడప కోటిరెడ్డి సర్కిల్ : రాయలసీమలో ఉన్నత విద్యా ప్రమాణాలు రావాలంటే కడపజిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కోటిరెడ్డి సర్కిల్‌లో చేపట్టిన ఉక్కు దీక్షలు 53వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే రాయలసీమ అనేక పెట్టుబడులు, వ్యాపారాలకు నిలయంగా ఉంటుందని, అలాగే ఉన్నత విద్య కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. ఇందుకు ఉదాహరణగా విశాఖపట్టణం అన్నారు. ఉక్కు పరిశ్రమను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మిస్తామని చెప్పాయని, ఇప్పుడు ఆ హామీని తుంగలో తొక్కారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, గోవర్దన్, మురళి, రమణ తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ కళాశాలలో ఐసీఏఆర్ కమిటీ

యూనివర్సిటీ క్యాంపస్: శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో ఆరురోజుల పర్యటన కోసం వచ్చిన భారత వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) రివ్యూ పీర్ కమిటీ మంగళవారం తిరుపతిలోని వెటర్నరీ కళాశాల, డెయిరీ టెక్నాలజీ కళాశాలను సందర్శించింది. ముందుగా డెయిరీ టెక్నాలజీ కళాశాలలో వివిధ విభాగాలను కమిటీ తనిఖీ చేసింది. ఆ కళాశాల అసోసియేట్ డీన్ కోటిలింగారెడ్డి కళాశాలలోని వసతులు, సౌకర్యాలు, పరిశోధనలను కమిటీకి వివరించారు. కళాశాల అసోసియేట్ డీన్ ఈశ్వరప్రసాద్ కమిటీకి అవసరమైన వివరాలను అందించారు. తర్వాత తాతయ్యగుంట గంగమ్మ ఆలయం వద్ద ఉన్న కళాశాల అనుబంధ ఆసుపత్రిని కమిటీ పరిశీలించింది.

ఈ కమిటీ బుధవారం ముత్తుకూరులోని మత్స్యకళాశాలను సందర్శిస్తుంది. 31న ప్రొద్దుటూరులోని వెటర్నరీ కళాశాల, ఒకటిన గన్నవరంలోని వెటర్నరీ కళాశాలను సందర్శించి అక్కడి బోధన, పరిశోధన, విస్తరణా కార్యక్రమాలను పరిశీలిస్తుంది. సెప్టెంబర్ 2న తన నివేదిక తయారు చేసి న్యూఢిల్లీలోని ఐసీఏఆర్ కార్యాలయంలో అందజేస్తుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఐసీఏఆర్ గుర్తింపు ఇస్తుంది.

తెలుగును అన్ని రంగాల్లో అమలు చేయాలి

వైవీయూ : తెలుగుభాషను అన్ని రంగాల్లో అధికారభాషగా అమలు చేయాలని వైవీయూ తెలుగుశాఖ విభాగాధిపతి ఆచార్య తప్పెట రామ ప్రసాద్‌రెడ్డి కోరారు. మంగళవారం వైవీయూలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుభాష ఔన్నత్యాన్ని, వ్యవహారిక భాషోద్యమం, పుట్టుక, దాని ప్రభావం, తెలుగుభాషకు ప్రాచీనభాష, బోధనా మాధ్యమంగా తెలుగుభాష, అధికార భాషగా తెలుగు అన్న అంశాలపై వివరించారు. వైవీయూ కళలు, మానవీయశాస్త్రాల డీన్ ఆచార్య పి. పద్మ మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగుశాఖ సహాయ అచార్యులు ఎం.ఎం. వినోదిని, జి. పార్వతి, ఎన్. ఈశ్వరరెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య తప్పెట రామప్రసాద్‌రెడ్డి

నిమజ్జనంలో అప్రమత్తంగా అగ్నిమాపక ఉద్యోగులు

కడప అర్బన్ : కడప నగరం శివార్లలోని బచ్చుంపల్లె చెరువు వద్ద ఈనెల 27వ తేదీన గణేశుని నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అగ్నిమాపక శాఖ ఉద్యోగులు కూడా తమ వంతు సహకారాన్ని అందించారు. మంగళవారం కూడా మధ్యాహ్నం నుంచే బచ్చుంపల్లె చెరువు వద్ద కడప ఫైర్ స్టేషన్ అధికారి నాగారాజునాయక్ ఆదేశాల మేరకు ఎల్‌ఎఫ్‌ఓ వెంకట సుబ్బయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అక్కడ లైఫ్ జాకెట్లతో పాటు, తమ వంతు సహకారాన్ని అందించారు.



కడప కల్చరల్ :

ప్రమాదపుటంచున తెలుగుభాష

తెలుగుభాష ప్రమాదపుటంచున నున్నదని భాషా వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, కానీ తెలుగువారు మాత్రం భాషను రక్షించుకునే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గిడుగు రామమూర్తి పంతులు జయంతి, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక బ్రౌన్ గ్రంథాలయంలో విద్యార్థులకు పద్యార్చన కార్యక్రమం నిర్వహించారు. కవిత విద్యా సాంస్కృతిక సేవా సంస్థ, జానమద్ది సాహితీపీఠం, డాక్టర్ భూతపురి సుబ్రమణ్యశర్మ మెమోరియల్ ట్రస్టు, కొండూరు పిచ్చమ్మ, వెంకట్రాజు స్మారక సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలుగు భాషాభిమానాన్ని వ్యక్తం చేస్తూ నాలుగు సంస్థలు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు. జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ మాట్లాడుతూ తెలుగుభాష ఔన్నత్యాన్ని గుర్తు చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు. తెలుగును మరిస్తే అమ్మను మరిచినట్లేనని, మాతృభాషతోనే సృజన అభివృద్ధి చెందుతుందని, కనీసం పదవ తరగతి వరకైనా తెలుగులోనే విద్యాబోధన జరగాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ విషయంగా తల్లిదండ్రులే ప్రధాన బాధ్యత వహించాలని సూచించారు. సభాధ్యక్షులు అలపర్తి పిచ్చయ్యచౌదరి మాట్లాడుతూ మాతృభాష నేర్చుకుంటే ఏ ఇతర భాషనైనా సులభంగా నేర్చుకోవచ్చని, మన ఆలోచనలను మాతృభాషలోనే స్పష్టంగా తెలుపగలమన్నారు. డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి ప్రధాన వక్తగా మాట్లాడుతూ 'గిడుగు' జీవిత చరిత్ర గురించి వ్యావహారిక తెలుగు కోసం ఆయన చేసిన శ్రమ గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పద్యార్చన పోటీలో విజేతలైన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. జానమద్ది విజయభాస్కర్, కొండూరు జనార్దన్‌రాజు, యలమర్తి మధుసూదన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.





బహుమతిని అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, ఎస్పీ బాబూజీ అట్టాడ, పాల్గొన్న భాషాభిమానులు

రాబందులు..!

- రాత్రి ఒక రేటు.. పగలు ఒక రేటు
- మార్గం మధ్యలో పేషెంట్ మరణిస్తే రెట్టింపు ధర
- అనుమతి లేకున్నా ఎల్‌పీజీ గ్యాస్‌తో తిరుగుతున్న అంబులెన్స్‌లు

ప్రొద్దుటూరు క్రైం :

ప్రాణాలు పోతున్నాయన్నా వారికి కనికరం ఉండదు.. అడిగినంత బాడుగ ఇవ్వాల్సిందే. ప్రాంతాలను బట్టి బాడుగ వాహనాలకు ఒక రేటు ఉంటుంది. కానీ అంబులెన్స్‌లకు మాత్రం ఉండదు. వారు నిర్ణయించే బాడుగే ఫైనల్. ఎందుకింత రేటు అని ప్రశ్నిస్తే బాడుగకు రామని కరాఖండిగా చెప్పేస్తారు. ఇలా ప్రొద్దుటూరులోని కొందరు అంబులెన్స్ నిర్వాహకులు ప్రజల అత్యవసరాన్ని ఆసరాగా తీసుకొని దోపిడీకి పాల్పడుతున్నారు. ఒక వైపు ప్రాణం పోతున్నా తమ బాడుగలో మాత్రం రూ.100 కూడా తగ్గించుకోమని పీక్కు తినే రాబందులు కూడా ఇక్కడ లేకపోలేదు. గతంలో అయితే వీరి దోపిడీ అధికంగా ఉండేదని, 108వాహనాలు వచ్చిన తర్వాత కొంత మేర తగ్గినట్లు ప్రజలు చెబుతున్నారు. పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో అత్యవసరంగా అంబులెన్స్ కావాల్సి వస్తే గతంలో ప్రైవేట్ అంబు లెన్స్‌కు ఫోన్ చేసి పిలిపించుకునేవారు. అయితే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన 108 అంబులెన్స్‌లు వచ్చిన తర్వాత వీరి దోపిడీకి కొంత వరకు అడ్డుకట్ట పడిందని చెప్పవచ్చు.

ప్రైవేట్ ఆస్పత్రుల పేరుతో అంబులెన్స్‌లు

వాణిజ్య కేంద్రంగా పేరొందిన ప్రొద్దుటూరులో జిల్లా ప్రభుత్వాస్పత్రితో పాటు సుమారు 40కి పైగా ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయి. ఇందులోని పలు ఆస్పత్రుల పేరుతో అంబులెన్స్‌లను నిర్వహిస్తున్నారు. ప్రొద్దుటూరులోని ఆస్పత్రుల నుంచి రోజు 8–10 అత్యవసర కేసులు హైదరాబాద్, కర్నూలు, తిరుపతి ఆస్పత్రులకు అంబులెన్స్‌ల ద్వారా తరలిస్తుంటారు. హైదరాబాద్‌కు టెంపో అంబులెన్స్ అయితే రూ.14 వేలు–15వేలు బాడుగ తీసుకుంటారు. టవేరా, బొలేరో అంబులెన్స్ వాహనాలకు రూ.10 వేలు–రూ.12 వేలు, ఒమిని అంబులెన్స్‌లకు రూ.5 వేలు–రూ.6 వేలు బాడుగ వసూలు చేస్తున్నారు. రాత్రి 12 తర్వాత అయితే బాడుగల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. సాధారణ బాడుగ కంటే రాత్రి సమయాల్లో రూ.3–4వేలు అదనంగా వసూలు చేస్తారని ప్రజలు వాపోతున్నారు. ఇతర ప్రాంతాల ఆస్పత్రులకు వెళ్లే సమయంలో మధ్యలో పేషెంట్ మృతి చెందితే, మృతదేహాన్ని తీసుకొని రావాలనే సాకుతో అదనంగా రూ.4–5 వేలు వసూలు చేస్తున్నారని పలువురు అంటున్నారు. అంబులెన్స్‌ల ధనదాహానికి ఉన్న ప్రాణాలు పోయే పరిస్థితి ఉందంటున్నారు. జమ్మలమడుగు, మైదుకూరు ప్రాంతాలకు మృతదేహం తీసుకొని వెళ్లాలన్నా రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నారు. అందరూ సిండికేట్‌గా ఏర్పడి బాడుగలు భారీగా పెంచినట్లు ప్రజలు చెబుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల సంబంధిత సిబ్బంది అంబులెన్స్ కోసం ఫోన్ చేసినందుకు గాను వారికి రూ.1000–1500 దాకా కమీషన్ ముట్ట చెబుతున్నట్లు వాహన నిర్వాహకులు చెబుతున్నారు.



ప్రైవేటు అంబులెన్స్‌లు

అనుమతి లేకుండా నడుస్తున్న అంబులెన్స్‌లు

పట్టణంలో చాలా చోట్ల ఒమిని వాహనాలను అంబులెన్స్‌లుగా మార్చారు. వీటికి ఎల్‌పీజీ గ్యాస్ ఏర్పాటు కోసం ముందుగానే అనుమతి పొంది ఉండాలి. అంబులెన్స్‌లుగా మార్పు చేయడానికి కూడా రవాణాశాఖ అనుమతి తప్పని సరి. అయితే వీటిలో చాలా వాహనాలు అనుమతి లేకుండా ఎల్‌పీజీ గ్యాస్ అమర్చి, అంబులెన్స్‌లుగా మార్చుకున్నట్లు తెలిసింది. పట్టణంలోని అధిక వాహనాలు కండీషన్ లేకుండా తిరుగుతున్నాయని, మధ్యలో ఆగిపోతే చాలా సార్లు రోగి తరఫు వాళ్లే వాహనాన్ని తోసిన సందర్భాలు కూడా చాలా ఉన్నాయి.

తనిఖీ చేసి వాహనాలను సీజ్ చేస్తాం



ప్రొద్దుటూరులో చాలా అంబులెన్స్‌లను అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారు. తనిఖీలు నిర్వహించి అనుమతి లేని వాటిని సీజ్ చేస్తాం. ఏ తరహా వాహనాలైనా నిబంధనలు కచ్చితంగా పాటించాలి. - అబ్దుల్ రాఫ్, ప్రొద్దుటూరు ఆర్టీఓ

పాము కాటుతో మహిళ మృతి

బద్వేలు అర్బన్ : బద్వేలు మండలంలోని రెడ్డికొట్టాల గ్రామానికి చెందిన ఆదిబోయిన పార్వతమ్మ (65) పాముకాటుకు గురై మృతిచెందింది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు పార్వతమ్మ భర్త 10 ఏళ్ల క్రితం కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని మరణించాడు. అలాగే ఒక్కగానొక్క కొడుకు రెండేళ్ల క్రితం పెట్రోల్ పోసుకుని మృతి చెందాడు. దీంతో పార్వతమ్మ గ్రామంలోనే రోడ్డు పక్కన బంకు పెట్టుకుని జీవనం సాగించేది. బంకులో కూర్చొని అప్పడాల కోసం పిండి రుబ్బుతుండగా పాము కాటుకు గురై మరణించింది. బి.కోడూరు ఎస్‌ఐ బాలమద్దిలేటి కేసు నమోదు చేశారు.

స్కూలు బ్యాగులో పాము

- కాటేయడంతో విద్యార్థి మృతి

బ్రహ్మంగారిమఠం: బ్రహ్మంగారిమఠం మండలంలోని తొట్లపల్లె పంచాయతీలో ఉన్న నర్సిరెడ్డిపల్లెలోని యత్తపు గురివిరెడ్డి కుమారుడు గురు కృష్ణారెడ్డి(11) పాము కాటుతో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని లింగా లదిన్నె పల్లెలో ఉన్న లిఖిత ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో గురు కృష్ణారెడ్డి మూడవ తరగతి చదువుతున్నాడు. సోమవారం పాఠశాలకు వెళ్లేందుకు తోటి విద్యార్థులతో స్కూల్ బస్సు కోసం రోడ్డుపై వేచి ఉన్నాడు. బస్సు ఆలస్యం కావడంతో స్కూల్‌బ్యాగ్ రోడ్డుకు సమీపంలోని పచ్చని గడ్డిలో ఉంచాడు. చిన్నపాము బ్యాగ్‌లోకి చేరుకుంది. గమనించని విద్యార్థి బస్సు రాగానే తోటి విద్యార్థులతో కలిసి బస్సు ఎక్కాడు. బస్సులో కూర్చోగానే బ్యాగులో ఉన్న పాము కృష్ణారెడ్డిని కాటు వేసింది. దీంతో బాలుడు బస్సులోనే కింద పడడంతో విద్యార్థులు కేకలు వేశారు. డ్రైవర్ బస్సును ఆపి పామును చంపినా ఫలితం లేదు. పాముకాటుకు గురైన విద్యార్థిని మైదుకూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. మంగళవారం విద్యార్థి మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

గల్ఫ్ బాధితురాలికి విముక్తి

- విలేకరుల సమావేశంలో కడప డీఎస్పీ వెల్లడి
- ఇంట్లో పనికి వెళ్లి నరకం అనుభవించాను: బాధితురాలి ఆవేదన

కడప అర్బన్ : గల్ఫ్ దేశాల్లో నరకం అనుభవించే వారిని స్వదేశానికి రప్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని కడప డీఎస్పీ షేక్ మాసుంబాషా పేర్కొన్నారు.మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కడప నగరంలోని ఫరీదా నగర్‌లో నివసిస్తున్న వెంకట లక్ష్మి (38) అనే మహిళ భర్త నెల రోజుల క్రితం జిల్లా ఎస్పీని కలిసి తన భార్యను కడపకు పిలిపించాలని ఫిర్యాదు చేశాడు. సౌదీఅరేబియాలోని దమ్మమ్‌లో షేక్ ఇంట్లో ఉంటున్న బాధితురాలి గురించి ఏజెంట్ ద్వారా కనుగొని ఆమెను కడపకు రప్పించారు. మంగళవారం కడప డీఎస్పీ కార్యాలయంలో బాధితురాలిని ఆమె భర్త సంజీవులుకు అప్పగించారు.

ఎస్పీ ఆదేశాల మేరకు దర్యాప్తు చేసి రప్పించాం: కడప డీఎస్పీ

జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడల ఆధ్వర్యంలో గల్ఫ్ బాధితుల విముక్తి కోసం 'బంధం' అనే యాప్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఈ బంధం ద్వారా ఎవరైనా గల్ఫ్ బాధితులు తమ కుటుంబ సభ్యులకు అక్కడి పరిస్థితులను తెలియజేస్తూ, తగిన వివరాలతో ఫిర్యాదు చేస్తే వారితో మాట్లాడి రప్పించే చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. బాధితురాలు వెంకటలక్ష్మికి భర్త సంజీవులు, కుమారులు రాము, అనిల్‌లు ఉన్నారు. భర్త సంజీవులు మున్సిపల్ కార్పొరేషన్‌లో కుళాయి నీళ్లు వదిలే పని చేస్తున్నాడు. 20 నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా తన భార్యను సౌదీ అరేబియాలోని దమ్మమ్‌లో షేక్ ఇంట్లో పని కోసం పంపించాడు.అక్కడ నెలకు 1000 రియాల్స్ (రూ. 17000) వేతనంగా ఇస్తారని ఒప్పందంతో చేరింది. అక్కడ పనులు చేయలేక, వాతావరణంలో మార్పుల వలన అనారోగ్యానికి గురైంది. అయినా అక్కడి షేక్ పట్టించుకోక పోవడంతో భర్త, పిల్లలకు అక్కడి పరిస్థితులను విలపిస్తూ చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు ఎస్పీకి చెప్పుకున్నారు. తర్వాత ఏజెంట్లను పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చి వెంకటలక్ష్మిని ఇండియాకు రప్పించారు. మరో ఏడు ఫిర్యాదులపై విచారణ చేస్తున్నామని త్వరలోనే వాటి వివరాలను వెల్లడిస్తామన్నారు.



గల్ఫ్ బాధితురాలి వివరాలను తెలియజేస్తున్న కడప డీఎస్పీ షేక్ మాసుం బాషా

షేక్ ఇంట్లో నరకం అనుభవించాను : బాధితురాలు వెంకటలక్ష్మి



సౌదీ అరేబియా దేశంలో షేక్ ఇంటో ఉన్న వారందరికీ వెట్టిచాకిరి చేయాల్సి వచ్చేది. లేకపోతే చిత్రహింసలకు గురి చేసేవారు. పోలీసుల దయ వలన ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వచ్చేశాను.

పోలీసులకు కృతజ్ఞతలు : బాధితురాలి భర్త సంజీవులు



నా భార్య ఇండియాకు వస్తుందనే నమ్మకం లేకపోయింది. పోలీసు అధికారులు నెలలోపే కడపకు రప్పించారు. ఎస్పీ, డీఎస్పీలకు కృతజ్ఞతలు.

ఇద్దరు మట్కా బీటర్లకు జైలు

లీగల్ (కడప అర్బన్): జిల్లా కోర్టులోని స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు ఇద్దరు మట్కా బీటర్లకు జైలు శిక్ష విధించింది. ఒక్కొక్కరికి ఐదు రోజుల జైలు శిక్షతో పాటు, రూ.300 జరిమానా విధించారు. వీరిలో పెండ్లిమర్రి మండలానికి చెందిన నారపు జయచంద్రారెడ్డి, కడపకు చెందిన పెసల నాగేశ్వర రెడ్డిలు ఉన్నారని కడప ఒన్‌టౌన్ సీఐ టీవీ సత్యనారాయణ వెల్లడించారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 10 రోజుల జైలు

కడప ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల మద్యం తాగి వాహనం నడిపిన అట్లూరు మండలానికి చెందిన బోయ రమేష్ అనే వ్యక్తికి జిల్లా కోర్టులో మంగళవారం 10 రోజుల జైలు శిక్షతో పాటు, రూ.2 వేలు జరిమానాగా విధిస్తూ తీర్పునిచ్చినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

కడపలో చైన్ స్నాచింగ్

కడప అర్బన్ : కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 28న భాగ్యనగర్ కాలనీలో నాగదీప్తి అనే మహిళ తన కుమారుడిని పాఠశాల నుంచి తీసుకుని వస్తుండగా చైన్ స్నాచింగ్ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు తన ఇంటి నుంచి పాఠశాల వద్దకు వెళ్లి కుమారుడిని తీసుకుని వస్తుండగా, ఇంటికి సమీపంలోకి రాగానే ఓ గుర్తుతెలియని వ్యక్తి వెనుక వైపు నుంచి పరుగెత్తుకుంటూ వచ్చి మెడలోని బంగారు చైన్‌ను లాక్కెళ్లి పోయాడు. దూరంగా పరుగెత్తి అక్కడ పార్కింగ్ చేసి ఉంచిన మోటార్ సైకిల్‌ను వేసుకుని వెళ్లి పోయాడని బాధితురాలు మంగళవారం ఫిర్యాదు చేసింది. చిన్న చౌక్ ఏఎస్‌ఐ గంగయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

బస్సు, లారీ ఢీ

- ఒకరు మృతి



లారీలోనే ఇరుక్కుపోయి మృతి చెందిన డ్రైవర్

పుల్లంపేట: కడప–చెన్నై జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున ఆర్టీసీ బస్సు, లారీ ఢీ కొన్న సంఘటనలో లారీ డ్రైవర్ మహదేవ అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. ఏపీ28–జడ్–1629 నెంబరుగల ఆర్టీసీ బస్సు రాజంపేట నుంచి గాదెలకు వెళుతోంది. ఎంహెచ్ 14–జె6–7628 నెంబరుగల లారీ చెన్నై నుంచి మహారాష్ట్రకు బయలుదేరింది. రెడ్డిపల్లి దాబా సమీపానికి రాగానే రోడ్డంతా గుంతలమయం కావడంతో లారీని పక్కకు మళ్లించడంతో ఆర్టీసీ బస్సును ఢీ కొంది. సంఘటన స్థలానికి పోలీసులు హుటాహుటిన చేరుకుని జేసీబీ సాయంతో లారీని పక్కకు తీసే సమయానికి డ్రైవర్ లారీలోనే ఇరుక్కుని మృతి చెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళపై పోలీసులకు ఫిర్యాదు

ప్రొద్దుటూరు క్రైం : జిల్లా ఆస్పత్రిలోని లేబర్ వార్డులోకి అనుమతి లేకుండా ప్రవేశించిన మహిళపై ఆస్పత్రి అధికారులు, బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జమ్మలమడుగుకు చెందిన హసీనా అనే గర్భిణి కాన్పు కోసం జిల్లా ఆస్పత్రికి వచ్చారు. అదే సమయంలో ప్రొద్దుటూరుకు చెందిన గంగమ్మ అనే మహిళ సిబ్బందికి తెలియకుండా లేబర్ వార్డులోకి ప్రవేశించింది. ఆమెను చూసిన నర్సింగ్ సిబ్బంది ప్రసవం కోసం వచ్చిన గర్భిణి తరఫు బంధువని భావించారు. వైద్యురాలు హసీనాకు ప్రసవం చేసే ముందు ఆమెకు కావలసిన వస్తువులను సమకూర్చింది. గంగమ్మను ఆస్పత్రి సిబ్బంది అని హసీనా బంధువులు భావించారు. ఆమెకు ప్రసవం అయిన తర్వాత కాన్పు సుఖంగా జరగడానికి సహకరించానని గంగమ్మ వారితో డబ్బు కూడా తీసుకుంది. ఆమె ఆస్పత్రి తరఫు మనిషి కాదని తెలుసుకున్న హసీనా బంధువులు మంగళవారం సూపరింటెండెంట్ లక్ష్మీప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. తర్వాత గంగమ్మపై ఔట్‌పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

మన చదువెంత..!

- ఎన్‌హెచ్‌ఆర్‌డీ ఆధ్వర్యంలో సర్వే
- సామర్థ్యం ఆధారంగా గ్రేడింగ్స్

బద్వేలు:

ప్రతి విద్యార్థి తరగతి పూర్తి చేసే సమయానికి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలి. తన సామర్థ్యాలను ప్రదర్శించగలగాలి. అయితే వారు తరగతికి అనుగుణంగా లక్ష్యాలను సాధిస్తున్నారా.. లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు ఈ ఏడాది దేశవ్యాప్తంగా నవంబరులో సర్వే చేపట్టనున్నారు. జాతీయ మానవ వనరుల అభివృద్ధి (ఎన్‌హెచ్‌ఆర్‌డీ) ఆధర్వంలో ఈ సర్వే చేపట్టనున్నారు. ఈ సర్వేకు అనుగుణంగా జిల్లాలోని ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలను సర్వశిక్షాభియాన్, ఎన్‌సీఈఆర్‌టీలు సంయుక్తంగా ఇవ్వనున్నాయి. ఇందుకుగాను ఇప్పటికే మూడు రోజుల పాటు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

సామర్థ్యాల పరిశీలన..

విద్యార్థుల్లో అవసరమైన సామర్థ్యాల పరిశీలన తెలుసుకునేందుకు నవంబరులో ఈ సర్వే చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మూడు, ఐదు, ఎనిమిదవ తరగతులకు ఈ సామర్థ్యాల పరీక్ష చేపడతారు. ప్రాథమిక స్థాయిలో మూడు, ఐదు, తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానంపై పరీక్షలు నిర్వహిస్తారు. ఒక్కో సబ్జెక్టులో 15 మార్కుల వంతున 60 మార్కులు ఉంటాయి. ప్రాథమికోన్నత స్థాయిలో ఎనిమిదవ తెలుగు, గణితం, సైన్సు, సోషల్‌కు సంబంధించి ఒక్కో సబ్జెక్టుకు 15 మార్కుల వంతున 60 మార్కులకు పరీక్ష చేపడతారు. మండలానికి మూడు పాఠశాలలను సర్వే నిర్వహించే రోజు ఎంపిక చేస్తారు. ఈ పాఠశాలల్లో ఎంపిక చేసిన తరగతుల్లోని విద్యార్థులకు మాత్రమే పరీక్ష నిర్వహిస్తారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన సిబ్బంది ఈ సర్వే పరీక్షలను పర్యవేక్షిస్తారు. ఈ పరీక్షల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలు ఎంత వరకు ఉన్నాయనే విషయాన్ని అంచనా వేసి మండలాలలకు, జిల్లాలకు, రాష్ట్రాలకు గ్రేడింగ్ ఇస్తారు. ఈ గ్రేడింగ్ ఆధారంగానే కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరయ్యే అవకాముందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు బోధన చేసే ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్ చేపట్టారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు వేర్వేరుగా నిర్వహించారు. జిల్లాలోని 3,178 పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న దాదాపు 16 వేల మంది ఉపాధ్యాయులు రెండు విడతలుగా టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీరంతా ఇప్పటి నుంచే వారి సామర్థ్యాలు మెరుగుపరిచే పనిలో పడ్డారు.



లక్ష్యాన్ని చేరాలనే..

విద్యార్థులు తరగతి గదిలో తమ లక్ష్యాలను సాధించాలి. ఈ లక్ష్యాలనే కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఆచీవ్‌మెంట్ టెస్టు పేరిట కొలుస్తోంది. దీనిపై ముందు జాగ్రత్త చర్యలు అవసరమనే దిశలో రాష్ట్ర ప్రభుత్వం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది.

– రమణారెడ్డి, ఉపాధ్యాయుడు, రామాపురం



ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

ట్రిపుల్ ఐటీల్లో సూపర్ న్యూమరీ సీట్ల కౌన్సెలింగ్

వేంపల్లె : రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం పరిధిలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలకు సంబంధించి సూపర్ న్యూమరీ సీట్ల కౌన్సెలింగ్ పక్రియ మంగళవారం ముగిసినట్లు డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావులు తెలిపారు. ప్రతి మండలం నుంచి ఒక్క విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో ప్రాతినిధ్యం ఉండాలన్న సంకల్పంతో ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఒక్క సీటును ప్రతిభ ఆధారంగా కేటాయించారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ నుంచి 34 మంది విద్యార్థులను కౌన్సెలింగ్‌కు పిలవగా.. 28 మంది అడ్మిషన్లు పొందారు. ఒంగోలు ట్రిపుల్ ఐటీకి సంబంధించి 23 మంది విద్యార్థులకు కౌన్సెలింగ్‌కు పిలవగా.. 20 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. కౌన్సెలింగ్ గైర్హాజరైన విద్యార్థులకు సెప్టెంబర్ 1వ తేదీన కౌన్సిలింగ్ పక్రియ ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పరిపాలన అధికారులు అమరేంద్రకుమార్ పంద్ర, జిలాని, విద్యా సంరక్షణ అధికారి కొండా రెడ్డి, ప్రొఫెసర్లు బ్రహ్మానందయ్య, రోజర్ బిన్ని, లింగమూర్తి పాల్గొన్నారు.

నేడు బయోమెట్రిక్‌పై అవగాహన సదస్సు

కడప ఎడ్యుకేషన్: కడప డివిజన్ పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బయోమెటిక్‌పై బుధవారం డీసీఈబీలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డీఈఓ శైలజ తెలిపారు. అవగాహన కల్పించడం కోసం అమరావతి నుంచి స్టేట్ నోడల్ పర్సన్ వచ్చారన్నారు. పాఠశాలల్లో సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయుడు బయోమెట్రిక్ పరికరాన్ని మూడు గంటలు పనిచేసేందుకు వీలుగా చార్జింగ్ పెట్టుకుని సమావేశానికి రావాలని కోరారు.

యాసిడ్ అటాక్ చట్టంపై అవగాహన ఉండాలి

– న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ యూయూ ప్రసాద్



మాట్లాడుతున్న జడ్జి యూయూ ప్రసాద్

లీగల్ (కడప అర్బన్) : విద్యార్థినులు, మహిళలు 'యాసిడ్ అటాక్' చట్టం గురించి అవగాహన కలిగివుండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి యూయూ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి యూయూ ప్రసాద్ మాట్లాడుతూ యాసిడ్ అటాక్ అనేది చట్ట రీత్యా నేరమన్నారు. లీగల్ సెల్ అథారిటీ 1987 ప్రకారం ఉచిత న్యాయ సలహా గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బలక్షుమ్మ, అధ్యాపకులు యుగళవాణి, వీరభద్రయ్యలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు: ఉచిత గదులు –3ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు– 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు– 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు– 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం– 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం –230 ఖాళీ ఉన్నాయి
బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

నేడు బండలాగుడు పోటీలు

బద్వేలు అర్బన్ : స్థానిక సిద్దవటంరోడ్డులోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద గల సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక ఉత్సవాల్లో భాగంగా బుధవారం సీనియర్ విభాగపు బండలాడుగు పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌జీఓ కాలనీలో మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించనున్న బండలాగుడు పోటీల్లో గెలుపొందిన ఎడ్లలకు మొదటి బహుమతిగా రూ.50,116లు, రెండవ బహుమతిగా రూ.35,116లు, మూడవ బహుమతిగా రూ.20,116లు, నాల్గవ బహుమతిగా రూ.10,116లు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

వైఎస్‌ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం
33.2°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా




మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్




మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కడప అర్బన్- దుర్గాప్రసాద్ : 98496 52908 అగ్రికల్చర్- ప్రభాకర్‌రెడ్డి : 97053 47653, సెవెన్ రోడ్స్- ఫణి : 91775 86087, కార్పొరేషన్- కిశోర్ : 98666 38987, కల్చరల్- పవన్ : 98855 06765, స్పోర్ట్స్- నాగరాజు: 9059851188, రూరల్- విశ్వప్రసాద్: 9705347649, ఎడ్యుకేషన్ - యల్లారెడ్డి : 8008003074 కోటిరెడ్డి సర్కిల్-జయరాజ్:9010278698, వైఎస్ఆర్ సర్కిల్- కొండయ్య : 9866930982



నీటిలోనే నానుతున్నాయ్!

- రొచ్చు రొచ్చుగా మారిన మట్టి రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న శివారు ప్రాంత ప్రజలు

రామాంజనేయపురం/సబ్‌జైల్ (కడప కార్పొరేషన్):

చినుకులకే నగర ప్రజలకు వణుకు పుడుతుంది. అలాంటిది జడిపట్టి వాన కురిస్తే ఎలా ఉంటుంది. రోడ్డంతా అధ్వానంగా మారుతుంది. వీధంతా నీరుంటుంది. ఇల్లు నీటిలోనే నానుతుంటుంది. ప్రస్తుతం నగర శివార్లలోని తిలక్ నగర్, నిజామ్ నగర్, సుందరయ్య నగర్, ఆర్కే నగర్, వరద కాలనీ, జర్నలిస్టు కాలనీ, చెన్నై రోడ్డులోని ఓబుల్‌రెడ్డి కాలనీ, రామాంజనేయపురం, బహుజన నగర్, సెంట్రల్ జైలు తదితర కాలనీలన్నీ నీటిలోనే తేలుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఫలితంగా కడపలో కురుస్తున్న వర్షాలకు ఆయా కాలనీలు ఇప్పటికీ నీటిలో నానుతున్నాయ్. ప్రధాన రహదారులపై నిలిచిన వాననీరు కాలువల్లోకి వెళ్లిపోయినప్పటికీ ఖాళీ స్థలాలు, మట్టిరోడ్లలో నిలిచిన నీరు మాత్రం తొలగలేదు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ఇంకా వాననీరు తొలగిపోలేదు. వానకు తడిసి ఈ రోడ్లన్నీ రొచ్చు రొచ్చుగా తయారయ్యాయి. ముఖ్యంగా రామాంజనేయపురంలోని పలు కాలనీల్లో రోడ్లు నడవడానికి కూడా వీల్లేని విధంగా మారిపోయాయి. పెద్ద గుంతలు, వాటి నిండా మురికి నీరు నిలవడంతో పాదచారులు, వాహన దారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ కాలువలు వంటి సౌకర్యాలు కూడా లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. పాత మున్సిపాలిటీ దాని పరిసర ప్రాంతాల్లో సిమెంటు రోడ్లపైనే మళ్లీ సిమెంటు రోడ్లు వేస్తున్న నగరపాలక అధికారులు కనీస వసతులు లేని ఈ కాలనీలను ఏళ్ల తరబడి పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.



ఓబుల్‌రెడ్డి వీధిలో నిలిచిన వాననీరు



జర్నలిస్టు కాలనీ, వరద కాలనీలను కలిపే రోడ్డు పరిస్థితి

ఎస్టేట్‌లో ఉప్పొంగుతున్న డ్రైనేజీ

దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో మ్యాన్‌హోల్స్ నుంచి డ్రైనేజీ నీరు ఉప్పొంగుతోంది. ఈ నీరు రోడ్లపైకి, ఖాళీస్థలాల్లో చేరి ఆ ప్రాంత పరిసరాలు తీవ్ర అపరిశుభ్రంగా మారాయి. దీంతో దోమలు, ఈగలు, కీటకాలు ఎక్కువై ఇక్కడి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రమైతే ఆ మురికినీటి నుంచి వచ్చే దుర్వాసన భరించలేని విధంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇటీవల కురిసిన వర్షాలకు రహదారులన్నీ రొచ్చు రొచ్చుగా మారాయి. దీనిపై నగరపాలక అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





బురదలో మహిళలు, చిన్నపిల్లల అవస్థ (ఇన్‌సెట్)
ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఖాళీ స్థలంలో నిలిచిన మురికినీటిలో దోమలు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కడప ఎడ్యుకేషన్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని 37వ డివిజన్ కార్పొరేటర్ జాకిరుద్దీన్ అన్నారు. అగాడివీధిలో నగరపాలక ప్రాథమిక ఉర్దూ పాఠశాలలోని విద్యార్థులకు ఆయన ఉచితంగా టై, బెల్ట్, గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసిఫ్, స్థానికులు నసీరుద్దీన్, మొహమ్మద్ అలీ, ఉపాధ్యాయులు హిఫాజతుల్లా, వాజీద్, గౌసున్నిసా, ఎస్ఎంసీ చైర్మన్ పౌజియా తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు గుర్తింపుకార్డులను అందజేస్తున్న కార్పొరేటర్ జాకిరుద్దీన్

గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు



పోలీసు సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ మాసూం బాషా

కడప అర్బన్ : వినాయక నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కడప డీఎస్పీ మాసుంబాష ఆధ్వర్యంలో గట్టి చర్యలు చేపట్టారు. ఈ విషయమై డీఎస్పీ తన కార్యాలయంలో పోలీసు అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు చేశారు. తమ పరిధిలో చివరి విగ్రహం నిమజ్జనం పూర్తయ్యేవరకు తగిన జాగ్రత్తలతో ఉండాలన్నారు. సీఐలు సత్యనారాయణ, భాస్కర్ రెడ్డి, మోహన్ ప్రసాద్, హేసుందర్ రావు, బి. రామకృష్ణ, పాల్గొన్నారు. కాగా నగరంలో మంగళవారం రోజూ నిమజ్జనాలు కొనసాగాయి.





వినాయక నిమజ్జనంలో యువత, మహిళల ఉత్సాహం

ఎన్‌జీఓ కాలనీలో అన్నదానం

- ప్రారంభించిన మేయర్ సురేష్‌బాబు

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఎన్‌జీఓ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద మంగళవారం భారీ అన్నదానం చేశారు. ప్రముఖ కాంట్రాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి అనసూయ అన్నదానం చేశారు. మేయర్ సురేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విఘ్నాలు తొలగిపోయి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ అందూరి రాంప్రసాద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుబ్బనరసయ్య

కడప కోటిరెడ్డి సర్కిల్ : పీజీ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుబ్బనరసయ్య తెలిపారు. మంగళవారం జంతు శాస్త్ర విభాగంలో పీజీ జువాలజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బనరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి అధ్యాపకులకు, తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. వైవీ యూనివర్శిటీ జంతుశాస్త్ర విభాగాధిపతి ఎస్పీ వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులందరూ టైం స్కేల్‌ను పాటిస్తూ రీడింగ్ డైరీ రాసుకోవాలన్నారు. పీజీ కో–ఆర్డినేటర్ రవిశేఖర్, ఎస్ఎం బాషా తదితరులు మాట్లాడారు. జంతుశాస్త్ర విభాగాధిపతి ఎస్.సచీదేవి, అధ్యాపకులు డాక్టర్ నరసింహా రావు, డాక్టర్ వై.సావిత్రి, శ్రీనీత, రెడ్డెయ్య పాల్గొన్నారు.

చలో విజయవాడ పోస్టర్ల ఆవిష్కరణ

కడప కార్పొరేషన్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రూపొందించిన చలో విజయవాడ పోస్టర్లను మున్సిపల్ ఉద్యోగులు మంగళవారం ఆవిష్కరించారు. కార్పొరేషన్ సభాభవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే మిలియన్‌మార్చ్‌లో ఉద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎంప్లాయీస్ నాయకులు మునికుమార్, శివకుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం సాధించకపోతే వేటు తప్పదు



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి

చెన్నూరు : విధుల్లో నిర్లక్ష్యం వీడి లక్ష్యం సాధించాలి. పనితీరును బట్టి సిబ్బందికి గ్రేడ్‌లు ఇస్తున్నాం మార్పు రాకపోతే వేటు తప్పదని డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి హెచ్చరించారు. చెన్నూరు మండల సమాఖ్య భవనంలో మంగళవారం ఖాజీపేట, చెన్నూరు మండలాల్లో వెలుగు శాఖ సిబ్బంది పనితీరుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు పటిష్టం కావడానికి, లక్ష్యాల సాధనకు ఆనిమేటర్లే పునాది అన్నారు. సీసీలు, ఏపీఎంల ర్యాంకులు తయారు చేస్తున్నామని పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. ఆనిమేటర్ల క్రమం తప్పకుండా లక్ష్యాల గురించి మాట్లాడుతూ సమావేశాలు ఏర్పాటు చేసి తద్వార ప్రగతి సాధించాలన్నారు. ఏపీడీ నాగరాజు, ఏసీ రఘునాథరెడ్డి, ధనుంజయ్, జాబ్స్ హరిప్రసాద్‌రాజు, ఎంఎస్ అధ్యక్షురాలు సోమ సుభాషిణి, ఏపీఎం, సీసీలు, ఆనిమేటర్లు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

పాళెంగొల్లపల్లెలో కలెక్టర్ పల్లెనిద్ర



మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావు నాయుడు

లక్కిరెడ్డిపల్లె : అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ బాబూరావు నాయుడు పేర్కొన్నారు. మండలంలోని పాళెంగొల్ల పల్లె, చిన్నపోతుల వాండ్లపల్లె, బురుజుపల్లె, మామిడిరెడ్డిగారిపల్లె తదితర గ్రామాల్లో ఆయన మంగళవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వస్తున్నట్లు సమచారం ఉన్నా ఏ ఒక్క మండల స్థాయి అధికారి కూడా అందుబాటులో లేకపోవడంతో వారిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జోరు వానలో కూడా ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో వస్తున్నారా.. మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాం ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఎలా నిర్వహిస్తున్నారు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందుతోందా అని ఆరాతీశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్షుమమ్మ, ఎంపీటీసీ సభ్యుడు గంగయ్య ,గ్రామస్తులు పాల్గొన్నారు.

కాసులకు కక్కుర్తి..

సోలార్ అభివృద్ధికి అడ్డు

- రైతుల ముసుగులో టీడీపీ వర్గీయుల పైరవీలు
- గుడ్‌విల్ అందలేదని అభివృద్ధి పనులకు ఆటంకం
- 150 ఎకాలను బినామీలకు కేటాయించాలని అధికారులపై ఒత్తిడి



అధికార పార్టీ నాయకులు చదును చేసిన భూమి

గాలివీడు :

తూముకుంట సోలార్ విషయంలో సోలార్ పనుల వేగవంతాన్ని నియోజకవర్గ టీడీపీ నాయకులు కొందరు గుడ్‌విల్ అందలేదని, ప్రభుత్వ ఆదేశాలకు బేఖాతర్ చేస్తూ సోలార్ పనులను అడ్డగించడం, యంత్రాలను నిలిపివేయిస్తూ అటు సోలార్ అధికారులకు, ఇటు రెవెన్యూ అధికారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. తూముకుంట గ్రామంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు పర్యటించి అనేక సందర్భాలలో సోలార్ నష్టపరిహారం బాధిత రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. మీకు రూపాయితో సహా నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం, జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, సోలార్ పనులను అడ్డగించరాదని చెప్పినా టీడీపీ నాయకులు మాత్రం గుడ్‌విల్ అందలేదని ఏకంగా తమ అనుచరుల పేర్లతో 150 ఎకరాలకు భూమికి పట్టాలు ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఏ రైతూ నష్టపరిహారంలో ఇబ్బందులు పడకూడదని, చిన్న ఆధారం ఉన్నా రైతులకు నష్టపరిహారం అందాలని చెప్పిన టీడీపీ నాయకులు లోలోపల గుడ్‌విల్ పైరవీలు చేస్తున్నారు. అధికారులు సోలార్ రైతుల జాబీతా, చుక్కల పట్టా తప్ప మిగితా రైతుల జాబీతాను సిద్ధం చేసి ఉన్నతాధికారులను పంపించారు. సోలార్ రైతులకు నష్టపరిహారం విషయంలో కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి తూముకుంట గ్రామంలో ఉన్న దళారి వ్యవస్థను దూరం పెట్టి రైతులకు త్వరగా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

యంత్రాల జోలికి వెళ్లితే క్రిమినల్ కేసులు

సోలార్ నష్టపరిహార విషయంలో రైతులు సమన్వయంగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్చించుకోవాలి. అలా కాకుండా యంత్రాల ఆపడం, సిబ్బందిని దుర్భాషలాడడం, శాంతిభద్రతలను ఉపేక్షిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. అన్యాయం జరిగిన బాధితులు తమ వద్దకు వస్తే నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపించి, నష్టపరిహారం అందించేందుకు పోలీసుల సహకారం, కృషి ఎల్లప్పుడు ఉంటుంది. – సీఐ పుల్లయ్య



నాలుగు రోడ్ల కూడలిలోని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్సీలు

వైభవంగా గణనాథునికి పూజలు

బద్వేలు అర్బన్ : పట్టణంలో వినాయక చవితి సందర్భంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆర్య వైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ వివేకానందరెడ్డి, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ వెంకటసుబ్బయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం తరపున వారిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

రూ. లక్ష పలికిన గణేశ లడ్డూ



రెడ్డెయ్యకు లడ్డూను అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

చిన్నమండెం(రాయచోటి రూరల్) : మండల పరిధిలోని వండాడి గ్రామం తూర్పు పల్లె దళితవాడలో మంగళవారం వినాయక ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా వినాయక లడ్డూ వేలం వేశారు. సుమారు 10కిలోల లడ్డూ ఏకంగా రూ. లక్షకు మూగెళ్ల గారి రెడ్డెయ్య దక్కించుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అంతకు ముందు వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చింతం ముసల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డిలు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.

ఉపాధ్యాయుడు కొట్టాడని విద్యార్థుల ఆందోళన

వల్లూరు: పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడానికి గుంతలు తీయలేదని వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపాల్‌రెడ్డి తమను కొట్టాడంటూ వల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట ఆ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి మంగళవారం ఆందోళన చేశారు. సోమవారం సాయంత్రం వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యార్థులను కొట్టడంతో వారు తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో ఉదయాన్నే పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల గేటు తాళం తీయనీయకుండా అడ్డుకుని ఆందోళనకు దిగారు . పోలీసులు అక్కడికి చేరుకుని సర్దిచెప్పడానికి ప్రయత్నించినప్పటికీ ఆందోళన విరమించలేదు. హెచ్‌ఎమ్ చంద్రమ్మ విషయాన్ని డీఈఓ కార్యాలయానికి తెలియజేశారు. దీంతో డిప్యూటీ ఈఓ జిలానీ బాషా పాఠశాలకు చేరుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. 10.45 గంటలకే గేటు తాళం తీసి లోపలికి వెళ్లారు. అనంతరం డిప్యూటీ ఈఓ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా రాత పూర్వకంగా ఫిర్యాదును స్వీకరించామని, దీనిపై వ్యాయామ ఉపాధ్యాయుడి వివరణ కోరినట్లు తెలిపారు.

నవరత్నాలతో జగనన్న పాలనకు బాట

బద్వేలు సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి పిలుపు



సభలో ప్రసంగిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి



హాజరైన నాయకులు, కార్యకర్తలు

బద్వేలు: నవరత్నాలతో జగనన్న పాలనకు బాటలు వేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని, ఇదే లక్ష్యంతో 2019 ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఎంపీ అవినాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బద్వేలు పట్టణంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, సమన్వయకర్త డాక్టర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నవరత్నాల సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రజాకంటక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. సీఎం చంద్రబాబు బూటకపు హామీలు, అబద్ధపు ప్రకటనలతో పాలన సాగిస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణాలు మాఫీ చేస్తామని చెప్పినా వాటిని నేటికి నేరవేర్చలేని స్థితిలో ఉన్నారన్నారు. 2019 ఎన్నికల్లో కచ్చితంగా జగన్ సీఎం అవుతారని, డ్వాక్రా సంఘాలకు పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం అర్హులకు పింఛన్ దక్కాలంటే ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని, వైఎస్సార్‌సీపీ కార్యకర్త అయితే అర్హత ఉన్నా దక్కని పరిస్థితి నెలకొందని వాపోయారు. ప్రతి చిన్నారి చదువుకునేందుకు ఆసరాగా అమ్మ ఒడి కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. తాము అధికారంలోకి వస్తే 25 లక్షల ఇళ్లను నిర్మించి లబ్ధిదారుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసి అందజేస్తామన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి మాట్లాడుతూ రాజన్న పాలన రావాలంటే జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. కార్యకర్తలంతా సమష్టిగా 2019 ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అమరనాథరెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో అవినీతి, సానుభూతి, బెదిరింపులు డబ్బులతో గెలిచారన్నారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ బూత్ లెవెల్ కమిటీలు ఎన్నికలను బాధ్యతగా తీసుకుని పని చేయాలని కోరారు. ప్రతి వంద మంది ఓటర్లకు ఒక సభ్యుడు బాధ్యత తీసుకుని పార్టీ నవరత్నాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు సమన్వయకర్త వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ చంద్రబాబు చెప్పిన వంద హామీలలో ఒకటి కూడా నేరవేర్చలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. కార్యక్రమంలో బద్వేలు మున్సిపల్ వైస్‌ఛైర్మన్ గురుమోహన్, కౌన్సిలరు గోపాలస్వామి, పార్టీ కన్వీనర్లు నల్లేరు విశ్వనాథరెడ్డి, బోడపాడు రామసుబ్బారెడ్డి, సుదర్శనం, సీఎం బాషా, యోగానందరెడ్డి, సరస్వతమ్మ, కుంభగిరి మల్లికార్జున రెడ్డి, ఎంపీపీ చితా విజయప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు సుదర్శనం, వెంకటసుబ్బయ్య ఆచారి, రామక్రిష్ణారెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు అంకన గురివిరెడ్డి, బసిరెడ్డి రామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుందరరామిరెడ్డి, పోలిరెడ్డి నాయకులు కరెంట్ రమణారెడ్డి, నాగార్జునరెడ్డి, అందూరి రామక్రిష్ణారెడ్డి, సుదా రామకృష్ణారెడ్డి, సింగసాని వెంకటసుబ్బయ్య, శివయ్య, కుప్పాల శ్రీరాములు, మాధవరెడ్డి, కల్లూరి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి మార్పునకు కృషి


సమావేశంలో పాల్గొన్న పందుల పెంపకందారులు



మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

పందుల పెంపకం దారుల సదస్సులో కలెక్టర్

కడప సెవెన్‌రోడ్స్ :

మున్సిపల్ ప్రాంతాల్లో పందులు కనిపిస్తే కాల్చివేయడం తప్పా వారి ఉపాధి గురించి ఇంతవరకు ఎవరూ ఆలోచించలేదు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలోనే తొలిసారిగా కలెక్టర్ బాబూరావునాయుడు మంగళవారం కలెక్టరేట్‌లో పందుల పెంపకం దారుల ఉపాధి మార్పుపై సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ఉన్న పందుల పెంపకం దారులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరై తమ గోడును కలెక్టర్‌కు విన్నవించారు. అనంతరం కలెక్టర్ బాబూరావునాయుడు మాట్లాడుతూ కాలానుగుణంగా మారాలని సూచించారు. పందుల పెంపకందారుల కుటుంబాల్లోని చదువుకున్న యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇప్పించడమే కాకుండా ఉపాధి కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు, వ్యవసాయ భూములు, రేషన్‌కార్డులు వంటివి మంజూరు చేస్తామని చెప్పారు. పాడిపరిశ్రమ, గొర్రెల పెంపకం, చీపుర్ల తయారీ, ఆటోల ద్వారా ఉపాధి పొందేందుకు అవసరమైన రుణాలు మంజూరు చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. పందుల పెంపకం దారుల ఉపాధి మార్పు అంశాన్ని కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతామని ఆయన భరోసా ఇచ్చారు. ఒక కార్యరరణ ప్రణాళికను తయారు చేసి దశల వారీగా ఉపాధి మార్పునకు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఇతర మున్సిపల్ కమిషనర్లు, పశుసంవర్ధకశాఖ జేడీ జయకుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయాచారి, నాబార్డు ఏజీఎం శ్రీనివాసులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మి, హౌసింగ్ పీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

– కలెక్టర్ బాబూరావు నాయుడు

కడప సెవెన్‌రోడ్స్ : స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేసి సకాలంలో లక్ష్యాలు చేరుకోవాలని కలెక్టర్ బాబూరావునాయుడు ఎంపీడీఓలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సభా భవనంలో జేసీ శ్వేత తెవతీయతో కలిసి ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో 100–200 వరకు మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. పంచాయతీల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందిని ఇందుకు ఉపయోగించుకోవాలన్నారు. అక్టోబరు 2 నాటికి నిర్దేశిత లక్ష్యాలు పూర్తి కాకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి జిల్లాకు నిధులు విడుదల కావని హెచ్చరించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ 61,500 టాయిలెట్స్‌కు జియో ట్యాగింగ్ చేస్తే అందులో 51 వేలు టాయిలెట్లు మాత్రమే మంజూరు ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. ఇంకా 10 వేల టాయిలెట్లకు ఎంపీడీఓలు మంజూరు ఉత్తర్వులు ఆన్‌లైన్ ద్వారా ఇవ్వాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి మాట్లాడారు. సీపీఓ తిప్పేస్వామి, డీపీఓ సుబ్రమణ్యం, గృహ నిర్మాణశాఖ పీడీ ప్రసాద్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఖాదర్‌బాషా, ఉపాధి హామీ ఏపీడీ మొగిలి చెండు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

కడప సెవెన్‌రోడ్స్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా శాఖ మంగళవారం కొత్త కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సురేష్, జిల్లా శాఖ అధ్యక్షుడు ఎం.రఘునాథరెడ్డి, ఆర్థిక కార్యదర్శి కె.బాల గంగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ఎండీ ఇలియాస్‌బాషా మాట్లాడారు. ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల కుదింపు, పెన్షన్ రద్దు లాంటి సంస్కరణలను తీసుకొచ్చిందని పేర్కొన్నారు. పెన్షన్, గ్రాట్యూటీకి మంగళం పాడాయని మండిపడ్డారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న పెన్షన్, పీఎఫ్ సౌకర్యాలను ఒకవేటుతో రద్దు చేయడం ఏమాత్రం తగదన్నారు. కేరళ, త్రిపుర రాష్ట్రాల్లో నేటికీ పాత పెన్షన్ విధానమే అమలులో ఉందని తెలిపారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. సీపీఎస్ విధారం రద్దయ్యే వరకు పోరాటం సాగిస్తామని చెప్పారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రమిచ్చారు. పలువురు ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఎట్టకేలకు ఆన్‌లైన్‌లో నమోదు

సాక్షి ఎఫెక్ట్..

కడప సెవెన్‌రోడ్స్ : స్వాతంత్ర్య సమరయోధుడు, దివంగత ఆలూరు పక్కీరప్ప పేరుతో మంజూరైన భూమిని రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. 'సమరయోధుని భూమికే ఎసరు' అనే శీర్షికన ఈనెల 9న సాక్షి టాబ్లాయిడ్‌లో వెలువడిన కథనంపై చాపాడు తహసీల్దార్ వి.పుల్లారెడ్డి స్పందించారు. ఎర్రగుంట్ల మండలం చిలమకూరు గ్రామానికి చెందిన పక్కీరప్పకు చాపాడు మండలం కుచ్చుపాప గ్రామ రెవెన్యూ పరిధిలో 5.04 ఎకరాల భూమిని గతంలో పట్టాగా ఇచ్చారు. 1992లో ఆర్వోఆర్ చట్ట ప్రకారం పాసు పుస్తకాలు జారీ చేశారు. అప్పటి నుంచి ఆ భూమి వారి కుటుంబ ఆధీనంలోనే ఉంది. అయితే ఇటీవల వ్యవసాయ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. పక్కీరప్ప భార్య దస్తగిరమ్మ ఆన్‌లైన్‌లో తమ భూమి వివరాలను పరిశీలించగా శ్రీనివాసులురెడ్డి అనే వ్యక్తి పేరిట నమోదై ఉండడం చూసి ఆందోళన చెందింది. దీనిపై 'సాక్షి' పై కథనాన్ని ప్రచురించడంతో తహసీల్దార్ స్పందించి ఆ భూమిని సమరయోధుని పేరిట ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు.

రైతుల కోసం నవభారత నిర్మాణం

- వ్యవసాయంలో రెట్టింపు ఆదాయంపై దృష్టి సారించాలి
- ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ–2 శివారెడ్డి

కడప అగ్రికల్చర్ : కేంద్ర ప్రభుత్వం రైతుల కోసమే నవ భారత నిర్మాణాన్ని తీసుకొచ్చిందని జిల్లా జాయింట్ కలెక్టర్–2 శివారెడ్డి అన్నారు. మంగళవారం ఊటుకూరులోని ఆచార్య ఎన్జీరంగా ప్రాంతీయ పరిశోధనా స్థానంలో 'సంకల్ప సిద్ధి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ–2 మాట్లాడుతూ సంకల్ప సిద్ధిలో ప్రధానంగా ఏడు అంశాలను చేర్చిందని తెలిపారు. ఉత్పత్తిలో వృద్ధి సాధించడం, పంట పెట్టుబడి ప్రభావిత ఉపయోగాలు, ఉత్పత్తి తర్వాత నష్టాలను తగ్గించడం, విలువ ఆధారిత వృద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం వంటి వాటిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ప్రధానంగా రైతులను ఉత్పత్తి దారుల సంఘాల పరిధిలోకి తీసుకువస్తే దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా మార్కెటింగ్‌కు ఉత్పత్తులను తీసుకువచ్చి విక్రయించుకోవడానికి వీలు కల్పించనున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను ఉప ఉత్పత్తులుగా మార్చుకొని కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే ఉపయోగంగా ఉంటుందని కేంద్రం చెబుతోందన్నారు. మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి దేశ వ్యాప్తంగా కృషి బజార్‌లను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగ దక్షిణ మండల వ్యవసాయ పరిశోధన స్థానం అసోషియేట్ రీసెర్చ్ డైరక్టర్ మునిస్వామి నాయుడు, జిల్లా వ్యవసాయశాఖ జేడీ డి.ఠాకూర్ నాయక్, రాయసీమ రీజియన్ మార్కెటింగ్ శాఖ జేడీ సుధాకర్, ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి కరుణాసాగర్, కేవీకే కో–ఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య, ఏరువాక కేంద్రం ఇన్‌చార్జ్ కో ఆర్డినేటర్ అంకయ్య కుమార్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యమాత ఉత్సవం అందరికీ సంబరం

- విజయవాడ పీఠాధిపతులు తెలగతోటి జోసెఫ్ రాజారావు
- ప్రారంభమైన ఆరోగ్యమాత ఉత్సవాలు


ఆరోగ్యమాత తేరు ప్రదక్షణలో విశ్వాసులు

కడప కల్చరల్ : ఆరోగ్యమాత ఉత్సవాలు విశ్వాసులందరికీ సంబరాలు తెచ్చిందని విజయవాడ పీఠాధిపతులు తెలగతోటి జోసెఫ్ రాజారావు అన్నారు. కడప నగరం రైల్వేస్టేషన్ వద్దగల ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో మంగళవారం ఆయన పతాకావిష్కరణ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాల ప్రారంభాన్ని తిలకిస్తున్న ప్రకృతి మాత ఆనందంతో పులకించిపోతోందని అభివర్ణించారు. ప్రభువుతోపాటు ఆయన అందించిన ఆరోగ్యమాత పట్ల విశ్వాసం కలిగి ఉన్న వారిని స్వస్థత పరిచే బాధ్యత ఆమె తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా సహాయ అర్చకులుగా కడప మేత్రాసన వికర్ జనరల్ మోన్సిగ్నోర్, ఈరి లూర్దు మరియన్న, మేత్రాసన ఛాన్సలర్ ఫాదర్ సగినాల పాల్ ప్రకాశ్, పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ కన్నా జయన్న సమిష్టి దివ్య బలిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యమాత తేరుతో విశ్వాసులు పాత గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. తొమ్మిదిరోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. సెయింట్ మేరీస్ కథడ్రల్ మరియాపురం ఫాదర్ సగిలి ప్రకాశ్, ఎంపీఎస్ఎస్ఎస్ డైరెక్టర్ ఎల్.ఆరోగ్యరాజ్, నందిపల్లె విచారణ గురువులు ఫాదర్ బడుగు శ్యాంసన్, ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం సహాయ గురువులు ఫాదర్ రాజన్న, డీకన్ ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాతలను ఆదర్శంగా తీసుకుందాం


మాట్లాడుతున్న ఎలియాస్‌రెడ్డి

కడప కల్చరల్ : సమాజానికి ఎందరో మహానుభావులు స్ఫూర్తినిచ్చారని, అలాంటి వారిని నేటితరం బాలలు ఆదర్శంగా తీసుకోవాలని భారత జాతీయ కళా వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా కన్వీనర్ ఎస్. ఎలియాస్‌రెడ్డి అన్నారు. వ్యావహారిక భాషోద్యమకర్త గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని స్థానిక శాంతినికేతన్ హైస్కూలులో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎలియాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లం అంతర్జాతీయ భాషే అయినా, దాన్ని నేర్చుకోవడానికి తెలుగు అవసరమన్నారు. సభాధ్యక్షుడు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తి తెలుగుభాష ఆవిర్భావం, ప్రస్తానం గురించి వివరించారు. ఇంటాక్ కో–కన్వీనర్ పాలెం వేణుగోపాల్ మాట్లాడారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. సంస్థ సభ్యులు రామ్మోహన్, రాణి, కరీముల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర గ్రంథాలయంలో భాషా దినోత్సవం

కడప కల్చరల్ : గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా కడప నగరంలోని కేంద్ర గ్రంథాలయ కార్యాలయంలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబాపురం వెంకట రమణారెడ్డి మాట్లాడారు. వ్యవహారిక భాషను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు గిడుగు చేసిన కృషిని ఆయన వివరించారు. ఈ సందర్భంగా గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ లైబ్రేరియన్ కె.ప్రకాశ్, సీనియర్ అసిస్టెంట్ పి.రాజ్‌కుమార్, ఎల్.శ్రీనివాసాచార్, గ్రంథాలయ అధికారులు తుపాకుల సురేష్, మల్లేష్, నాగాంజలి పాల్గొన్నారు.


గిడుగు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వెంకట రమణారెడ్డి, సిబ్బంది



బచ్చుంపల్లె చెరువులో మంగళవారం వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న యువకులు



వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న జనం

బై బై.. గణేశా..

గ్రామోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్న జనం

వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన చవితి పందిళ్లలోని వినాయక విగ్రహాలను ఐదవరోజు మంగళవారం కూడా నిమజ్జనానికి తరలించారు. కడప నగర పరిధిలోని కేసీ కెనాల్, బచ్చుంపల్లె చెరువు తదితర ప్రాంతాలలో పోలీసుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు ఉదయం పూజలు నిర్వహించి మధ్యాహ్నం భారీగా అన్నదానాలు చేశారు. అనంతరం గణేశునికి జేజేలు పలుకుతూ ప్రత్యేక వాహనాలపైకి చేర్చి నిమజ్జనానికి తరలించారు. యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉల్లాసంగా పాల్గొన్నారు. 37వ డివిజన్‌లోని అక్కాయపల్లెలో గణేశుని విగ్రహాన్ని కార్పొరేటర్ పాకా సురేష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. - కడప కల్చరల్

వినాయకుడి లడ్డూకు వేలం పాట

కడప కార్పొరేషన్:

కడప నగరం చిన్నచౌకులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద విఘ్నేశ్వరుని లడ్డు రూ.91వేలకు అమ్ముడుపోయింది. మంగళవారం సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నెల్లూరు మస్తాన్‌రెడ్డి వేలంపాటలో ఈ లడ్డును సొంతం చేసుకున్నారు. మస్తాన్‌రెడ్డిని నగర మేయర్ కె.సురేష్‌బాబు అభినందించారు. ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డిని మేళతాళాలతో ఊరేగింపుగా అతని ఇంటివద్దకు తీసుకుపోయారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వామివారిని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కుండ్ల ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కడపలో స్వామి వారి లడ్డును మస్తాన్‌రెడ్డి తలపై ఉంచి ఊరేగిస్తున్న దృశ్యం

నందలూరులో..

నందలూరు :

మండలంలోని నందలూరు పంచాయితీ పరిధిలోని నీలిపల్లిలో వినాయకుని వద్ద మంగళవారం నిర్వహించిన లడ్డు వేలంపాటలో అత్యధికంగా రూ.1.05లక్షలు పలికింది. అదే గ్రామానికి చెందిన ఉప్పుశెట్టి ఆదినారాయణ కుమారులు ఉప్పుశెట్టి సుధీర్, ఉప్పుశెట్టి పృధ్వీలు లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు.



గోపవరం మండలం కాలువపల్లెలో మంగళవారం వినాయకుడి లడ్డూకు వేలం పాట నిర్వహించారు. ఓబులమ్మ అనే మహిళ రూ.1.50 లక్షలకు లడ్డూను దక్కించుకుంది. - గోపవరం

తెలుగేదీ...?



తెలుగును విస్మరిస్తున్నారనడానికి ఈ చిత్రాలే ఉదాహరణగా నిలుస్తున్నాయి. దేశభాషలందు తెలుగు లెస్స అని గొప్పగా చెప్పకుంటున్నా.. ఆచరణలో మాత్రం పాటించడం లేదు. కడప నగరంలోని పలు కార్యాలయాలకు, అతిథి గృహాలకు ఆంగ్లంలోనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. వీటిని చూసిన వారు తెలుగుకు ఇచ్చే గౌరవం ఇదేనా.. అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తెలుగు అమలుకు కృషి చేయాలని భాషాభిమానులు కోరుతున్నారు. - ఫొటోలు: రమేష్ తీట్ల

ప్రారం

- ప్రారంభానికి నోచుకోని హాకీ అకాడమీ భవనం
- వృథాగా రూ. 6.50కోట్ల విలువైన ఆటల కేంద్ర
- ఆకతాయిల అడ్డాగా మారిన ఇండోర్ స్టేడియం
- క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వని ప్రభుత్వం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు

పులివెందుల రూరల్:

క్రీడలకు సంబంధించి ఏదైనా కార్యక్రమం జరిగిందంటే వ
లు ముందుగా మాట్లాడేది 'విద్యతోపాటు క్రీడలలో రాణించాలి
క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్' ఉందంటారు. ఇది నిజమే
అయితే పులివెందులలోని హాకీ అకాడమీ, ఇండోర్ స్టేడియ
గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



- జిల్లాలోని హాకీ క్రీడాకారుల కోసం రూ.2.10 కోట్లతో 2013లో నిధులు మంజూరు చేయగా.. 2014 చివరి నాటికి హాకీ అకాడమీ భవనాలు పూర్తి చేశారు. అప్పటి నుంచి ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ఆర్‌అండ్‌బీ అధికారులు ఓ వాచ్ మేన్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని శాప్ అధికారులకు 25 సార్లు లేఖలు రాసినా స్పందన మాత్రం లేదు. ప్రస్తుత కలెక్టర్ బాబూరావు నాయుడు అయినా దృష్టి సారించి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

ఆకతాయిల అడ్డగా మారిన ఇండోర్ స్టేడియం:

ఆకతాయిలకు అడ్డగా ఇండోర్ స్టేడియం మారిపోవడంపట్ల క్రీ
కారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రూ.4.50కో
వ్యయంతో నిర్మాణాలు చేపట్టినా.. నిధుల కొరత కారణంగా ప
లు అర్ధాంతరంగా ఆగిపోయాయి.

- ఇండోర్ స్టేడియం పనులు 2013లో ప్రారంభించారు. నిధు
కొరత కారణంగా 2014 చివరి నాటికి ఆగిపోయాయి. దాదా
రూ.2.50కోట్ల నిధులతో స్టేడియం నిర్మించారు. ఫ్లోరింగ్ రూప
మౌళిక వసతులకు మరో రూ.3కోట్లు అవసరం కానుంది.
- పులివెందుల నియోజకవర్గంలో క్రీడాకారులకు హాకీ అకాడమ
ఇండోర్ స్టేడియం ఏర్పాటుతో ఎంతో మేలు జరుగుతుంద
ఆశించినా.. అవి వినియోగంలోకి రాకపోవడంపట్ల క్రీడాకారు
ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- ఈ అసంపూర్తి భవనాల వద్ద సాయంత్రం వేళలో తాగుబోతుల
ఆకతాయిలు తిష్ట వేస్తున్నారు. దీంతోపాటు రాత్రివేళల
అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. పోలీస్‌స్టేష
కు అర్ధకిలోమీటరు సమీపంలో ఉండే క్రీడా మైదానం
అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా.. పోలీసులు పట్టించు
కోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.











...ంచేదెన్నడో..?


ప్రారంభానికి నోచుకోని హాకీ అకాడమీ భవనం


నిధుల కొరత కారణంగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియం

క్రీడాకారుల ఆవేదన:

నియోజకవర్గంలో టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, బాస్కెట్ బాల్, హాకీతోపాటు ఇతర క్రీడలలో మంచి ప్రతిభ కల్గిన క్రీడాకారులు ఉన్నారు. అయితే వారు సాధన చేయడానికి స్టేడియం అందుబాటులో లేకపోవడంతో పోటీలలో పాల్గొనేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పులివెందులలో నిర్మించిన వాటిని వినియోగంలోకి తేవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

స్వాధీనం చేసుకోవాలని లేఖ రాసాం:

హాకీ అకాడమీ భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. స్వాధీనం చేసుకోవాలని దాదాపు 25 సార్లు శాప్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖలు రాసాం. అయినా స్పందించడంలేదు. ఇటీవలే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. - శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బీ డీఈఈ, పులివెందుల

వెంటనే వినియోగంలోకి తేవాలి:




అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుని హాకీ అకాడమి, ఇండోర్ స్టేడియాలను వినియోగంలోకి తేవాలి. మాలాంటి క్రీడాకారులకు ఎంతో ఉపయోగం. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుని ప్రారంభించాలి.
- లావణ్య, హాకీ క్రీడాకారిణి, నల్లపురెడ్డిపల్లె

ప్రోత్సహిస్తే మరింత రాణిస్తా:



హాకీ క్రీడాకారులకు సరైన రీతిలో ప్రోత్సాహం లేదు. సాధన చేయడానికి అకాడమీ అందుబాటులో లేదు. దీని కారణంగా ఇతర ప్రాంతాల వారితో పోటీలలో మరింత దీటుగా రాణించలేకపోతున్నాం. అకాడమీ వినియోగంలోకి తేవాలి.
- రాంబాబు, హాకీ క్రీడాకారుడు, నల్లపురెడ్డిపల్లె

హనుమద్వాహనంపై శ్రీరంగడు



పులివెందుల్లో ప్రసిద్ధిగాంచిన శ్రీరంగనాథస్వామి ఆలయంలో నూలుపూజ పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం స్వామి వారు హనుమద్వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులచే ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజేష్ శర్మ విశేష పూజలు జరిపించారు. అనంతరం భక్తులు వనభోజన మహోత్సవంలో పాల్గొని ఆనందించారు. నేడు శ్రీరంగనాథస్వామి సింహ వాహనంపై భక్తులను దర్శనమివ్వనున్నారు.
- పులివెందుల టౌన్

రేపటి నుండి మహాకుంభాభిషేకం

శ్రీరంగనాథస్వామి ఆలయ రాజగోపురం పునరుద్ధరించిన సందర్భంగా 31వతేదీ నుండి 3రోజులపాటు మహా కుంభాభిషేక మహోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 1వతేదీన బండలాగుడు పోటీలను నిర్వహించనున్నారు.

ముగ్గుల పోటీ



ఒంటిమిట్టలో ముగ్గుల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివేకనందానగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద మంగళవారం భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతితోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసాపత్రాలను అందచేశారు. మొదటబహుమతి విజయలక్ష్మీ, రెండవ బహుమతి స్వాతి, మూడవ బహుమతి జయలక్ష్మీ, నాల్గవ బహుమతి లతలు నిలిచారు. వీరికి నిర్వాహకులు వెండి కుంకమభరిణి బహుమతిగా అందచేశారు.
- ఒంటిమిట్ట (రాజంపేట)

చిత్రావతి ఛిద్రం..!


నదిలోనే బోర్లు వేస్తూ..

▶ మొదటిపేజీ తరువాయి

వాటిని కూడా సొంత భూముల్లాగా కౌలుకు కూడా ఇస్తున్నారు. ఏమైనా అంటే ఏళ్ల తరబడి వాళ్లే సాగుచేస్తుండడం...అడిగే వారు లేకపోవడంతో అక్రమార్కులు నదులను కూడా వదలకుండా ఆక్రమించుకుని సాగు చేస్తున్నారు. జిల్లాలోని పాపాఘ్ని, కుందూ, పెన్నాతోపాటు ఇతర నదుల్లో కూడా పంటల సాగుతో ఆక్రమణలు కొనసాగుతున్నాయి. చిత్రావతి నది కూడా ఛిద్రమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.అటు అనంతపురం జిల్లాతోపాటు ఇటు వైఎస్సార్ జిల్లాలోని లింగాల ప్రాంతంలో కూడా చిత్రావతి ప్రవహిస్తోంది.

అనంతపురం–వైఎస్సార్ జిల్లాలో ప్రవహించే చిత్రావతి నదిలో భూముల సాగు ఏళ్లుగా సాగుతోంది. అనంతపురం జిల్లాలోని తాడిమర్రి, ధర్మవరం, వైఎస్సార్‌జిల్లాలోని లింగాల మండలాల్లో అనేక మంది నదిలో భూభాగాన్ని ఆక్రమించుకుని పంటలు పెడుతున్నారు. గతంలో కొంత మంది తోటలను సైతం సాగు చేశారు. ప్రస్తుతం ఆరుతడి పంటల పేరుతో అనేక రకాల పంటలు సాగు చేస్తున్నారు. సుమారు 160–200 ఎకరాల మేర చిత్రావతి నది ఆక్రమణకు గురైనట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ కొంతమంది తెలుగు తమ్ముళ్లు కూడా చిత్రావతిలో తెగబడినట్లు తెలియవచ్చింది. ముందుగా....నది పరివాహక ప్రాంతంలోని నీరు తక్కువగా ప్రవహించే ప్రాంతాలను ఎంపిక చేసుకుని కొంతమేర సాగు చేయడం, తర్వాత కాలంలో ఆక్రమించుకోవడం సాగుతూనే వస్తోంది. అధికారులు కూడా పెద్దగా పట్టించుకోకపోవడంతో ప్రతి ఏడాది మాది అనుకున్న పొలంలో సాగు చేస్తున్నారు.

అన్నిచోట్ల ఆక్రమణలే!

పాపాఘ్ని మొదలుకొని చిత్రావతి, పెన్నానదుల్లో ఎక్కడ చూసినా ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. చిత్రావతికి సంబంధించి లింగాల మండలంలో, అలాగే పాపాఘ్నికి సంబంధించి వేంపల్లె ప్రాంతంలో, పెన్నాకు సంబంధించి ఎక్కడ పడితే అక్కడ ఆక్రమణలు ఉన్నాయి. ఇక బోర్ల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. అన్నిచోట్ల ఇష్టానుసారంగా బోర్లు వేసి సాగుకు తరలిస్తున్నారు. ఎవరి అనుమతి లేకుండానే నీటిని తోడేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టి మోటార్ల ద్వారా ఉన్న కాడికి నీటిని తోడేస్తుండడంతో భూగర్భ జలాల సమస్య కూడా ఏర్పడుతోంది.

నోటీసులతో సరిపెట్టిన అధికారులు

జిల్లాలో నదిపరివాహక ప్రాంతాలను ఆక్రమించిన వారిపై అధికారులు పెద్దగా కఠిన చర్యలు తీసుకున్న సందర్భాలు లేవు. ఎక్కడ చూసినా నోటీసులు ఇచ్చి సరిపెడుతున్నారు. అలా ఒకటి, రెండుసార్లు ఇచ్చినా కూడా ఆక్రమణదారులు మాత్రం ఖాళీ చేయడం లేదు. పెద్ద ఎత్తున నదులను ఆక్రమిస్తున్నా అధికారులు ఎందుకు ఉపేక్షిస్తున్నారో అర్థం కావడం లేదు.

అట్లూరు, తొండూరు తహసీల్దార్లపై సస్పెన్షన్ వేటు

▶ మొదటిపేజీ తరువాయి

తహసీల్దార్ కనకదుర్గయ్య గతంలో ఒంటిమిట్టలో పనిచేస్తున్నప్పుడు 14 ఎకరాల ప్రభుత్వ భూమిని అసైన్‌మెంట్ కమిటీ అప్రూవల్ లేకుండా ఇతరుల పేరిట ఆన్‌లైన్ ద్వారా అక్రమంగా బదలాయించారు. మైలవరం డిప్యూటీ తహసీల్దార్ కె.వెంకటసాయినాథ్ గతంలో ఆ మండలానికి పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించేవారు. ఆ సమయంలో సోలార్ భూములను ఆన్‌లైన్ చేయడంలో అవకతవకలకు పాల్పడ్డారు. అలాగే గురజాల గ్రామ రెవెన్యూ అధికారి మునిశేఖర్ కూడా భూముల ఆన్‌లైన్ విషయంలో అవకతవకలకు పాల్పడినందున వీరికి సీసీఏ రూల్స్ ప్రకారం ఆర్టికల్ ఆఫ్ చార్జెస్‌ను కలెక్టర్ జారీ చేశారు.

ఆశల మోసులు


చింతకొమ్మదిన్నె వద్ద విత్తనానికి సిద్ధం చేసిన పొలం

▶ మొదటిపేజీ తరువాయి

ప్రధాన పంట వేరుశనగ సాగు చేయలేకపోయిన రైతుల కోసం వీటిని పూర్తి ఉచితంగా ఇస్తున్నామని జిల్లా వ్యవసాయశాఖ జేడీ డి ఠాకూర్‌నాయక్ తెలిపారు. అలసంద 650 క్వింటాళ్లు, మినుములు 120 క్వింటాళ్లు, పెసలు 50 క్వింటాళ్లు, ఉలవలు 500 క్వింటాళ్లు పంపిణీ చేయడానికి ఆయా మండలాల్లో నిల్వ చేశారని అన్నారు. కొన్ని మండలాల్లో పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు.

జిల్లాలో ఖరీఫ్‌లో జూన్ నెలలో 69.2 మిల్లీ మీటర్ల వర్షపాతానికిగాను 87.1 మి.మీ కురిసింది. జూలైలో 96.7 మి.మీ కురవాల్సి ఉండగా కేవలం 46.25 మి.మీ పడింది. ఆగస్టు నెలలో 114 మి.మీకి గాను 182.5 మి.మీ కురిసింది. దీంతో 60,335 హెక్టార్లలో సాగైన పంటలకు ఈ వానలు ఊపిరి పోశాయని వ్యవసాయాధికారులు తెలిపారు. ఇప్పటి వరకు బాగానే ఉన్నా వర్షాలు అధికమై నీరు 16,428 హెక్టార్లలో సాగైన పత్తి పంట కయ్యల్లో నిలిస్తే తెగుళ్లు ఆశించే ప్రమాదం ఉందని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) కో ఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య తెలిపారు. అయితే జొన్న, సజ్జ, మొక్కొజొన్న, కంది, పెసర, మినుము ఇతర పప్పుధాన్యపు పంటలకు ఈ వానలు చాలా మేలు చేశాయని తెలిపారు. జూలైలో సాగు చేసిన వేరుశనగ పంట మంచి దిగుబడే వస్తుందని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు ఠాకూర్ నాయక్ చెప్పారు. వానలు ఎక్కువగా పడితే సాగైన పసుపు పంటకు దుంపకుళ్లు, తాటాకు తెగులు ఆశించవచ్చని ఉద్యానశాఖ అసిస్టెంట్ డైరక్టర్లు వెంకటేశ్వరరెడ్డి, రవీంద్రనాధ రెడ్డి తెలిపారు. ఉల్లి కయ్యల్లో కూడా వర్షపు నిలబడితే గడ్డలు కుళ్లిపోతాయని, అందువల్ల రైతులు కయ్యల్లోని నీరు ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పూలతోటల్లో కూడా నీరు నిలబడకుండా చూసుకోవాలని లేకపోతే ఆకుమచ్చ తెగులు ఆశించవచ్చని అన్నారు.

అస్త్రాలతో చీడపీడల నివారణ

కడప అగ్రికల్చర్ :

ప్రకృతి వ్యవసాయంలో కషాయాలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే ప్రకృతి వ్యవసాయంలో రసాయనిక పురుగు మందుల వాడకానికి అవకాశంలేదు. దీంతో కషాయాలతోనే తెగుళ్ల, పురుగులను సంమర్ధవంతంగా నివారించుకోవచ్చు. ఈ విషయాన్ని జిల్లాకు చెందిన రైతులు ఎంతోమంది నిరూపించారు. ఈ నేపథ్యంలో కషాయాలు ఎలా తయారు చేసుకోవాలి. అవి ఏయే తెగుళ్ల, పురుగుల నివారణకు పనికి వస్తాయి, వాటి ఉపయోగాలను జిల్లా వ్యవసాయ శాఖలోని సేంద్రియ వ్యవసాయ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ మజీద్ అహ్మద్ రైతులకు వివరిస్తున్నారు.

- ప్రకృతి వ్యవసాయంలో కషాయాలకే అత్యంత ప్రాధాన్యత
- ఆకులు, అందుబాటులోని పదార్థాలతోనే తయారు చేయవచ్చు
- ఉపయోగాలను వివరించిన సేంద్రియ సేద్య విభాగ ఏడీ మజీద్ అహ్మద్



కషాయద్రావణాన్ని కర్రతో కలియతిప్పుతున్న రైతు విజయకుమార్

పురుగులకు సంహస్వప్నం వావిలాకు కషాయం...

వావిలాకు వంకల్లోను, వాగుల్లోను, పొలాల గట్ల వద్ద విరివిగా కనిపించే చెట్టు. ఈ చెట్టు ఆకులు 5 కిలోలు తీసుకుని, దీనికి 10 లీటర్ల నీటిలో కలపాలి. కుండలో వావిలాకు, నీరు పోసి అరగంట నుంచి గంట సేపు ఉడకబెట్టాలి. ఉడకబెట్టే సమయంలో కలియబెడుతుండాలి. ఇలా ఉడకబెట్టిన ద్రావణం సుమారు 5 లీటర్లు అవుతుంది. ఆ తరువాత కషాయాన్ని బాగా చల్లార్చి పలుచని గుడ్డతో వడబోయాలి. కషాయానికి 500 గ్రాముల కుంకుడు కాయల రసాన్ని కలపాలి. ఈ ద్రావణాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరా భూమిలో సాయంత్రం వేళ పిచికారీ చేయాలి.

పశువుల పేడ, మూత్రం..

పశువుల పేడ, మూత్ర ద్రావణం మొక్కలకు తక్షణం శక్తినిస్తుంది. వర్షాభావ పరిస్థితుల్లో తెగుళ్ల, పురుగుల సమస్యల నుంచి బయట పడటానికి దీనిని వాడుకోవచ్చు. ఈ ద్రావణంలో నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మపోషకాలు ఉంటాయి.

ఎలా తయారు చేసుకోవచ్చంటే...

పశువుల పేడ 5 కేజీలు, పశువుల మూత్రం 5 లీటర్లు, సున్నం 150 గ్రాములు అవసరం.

- 5 కేజీల పేడ, 5 లీటర్ల మూత్రం తీసుకుని 5 లీటర్ల నీటిలో కలిపి ఒక తొట్టిలో నిల్వ చేయాలి.
- తొట్టిపై మూతపెట్టి 4 రోజుల పాటు ఆ మిశ్రమాన్ని మరగబెట్టాలి.
- ఈ మిశ్రమాన్ని 4 రోజుల తర్వాత కొద్దిగా నీరు చేర్చి వడబోసి 150 గ్రాముల సున్నం కలపాలి. ఈ ద్రావణాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరా పొలంలో ఒకసారి పిచికారీ చేయాలి.

ఉపయోగాలు...

ఈ ద్రావణాన్ని పిచికారీ చేస్తే దాని ఘాటైన వాసనకు రెక్కల పురుగులు పంటపై గుడ్లు పెట్టడానికి ఇష్టపడవు. పంట బెట్టను వారం రోజుల వరకు తట్టుకుంటుంది. వరిపైరులో వచ్చే అగ్గి తెగులును సమర్థవంతంగా నివారిస్తుంది. పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. దీనికి ఇంగువ కలిపి పిచికారీ చేసుకుంటే బాగుంటుంది.

కాయతొలుచు పురుగులకు అగ్నిఅస్త్రం..

ఆవుమూత్రం 10–15 లీటర్లు, పొగాకు(దుగ్గ)1 కేజీ, తెల్లగడ్డలు 1/2 కిలో, పచ్చి మిరప 1 కేజీ, వేప ఆకులు 5 కేజీలు తీసుకుని ముద్దగా నూరిపెట్టుకోవాలి. ఒక మట్టి కుండలో పది లీటర్ల గోమూత్రం తీసుకుని ఇందులో నూరి పెట్టుకున్న ముద్దలను వేసి మూతపెట్టి ఉంచాలి. నాలుగు పొంగులు వచ్చే విధంగా బాగా ఉడికించాలి.

- ఎకరాకు 100 లీటర్ల నీటికి 2–3 లీటర్ల అగ్నిఅస్త్రం కలిపి పిచికారీ చేయాలి. దీన్ని మూడు నెలల వరకు ఉపయోగించవచ్చు.

బ్రహ్మాస్త్రం..

ఒక పాత్రలో పది లీటర్ల గోమూత్రం తీసుకుని వేపాకు, సీతాఫలం, ఆముదం, ఉమ్మెత్త, జామ, బొప్పాయి, కాకర, వయ్యారిభామ ఇలా ఐదు రకాల ఆకులను 2 కిలోలు తీసుకుని ముద్దగా నూరి గోమూత్రంలో కలపాలి. తర్వాత పాత్రపై మూతపెట్టి అరగంటసేపు బాగా ఉడికించాలి. ఉడికిన తరువాత కుండను కిందకు దించి 48 గంటల వరకు చల్లారనివ్వాలి. గుడ్డతో వడబోయాలి. ఎకరాకు 100 లీటర్ల నీటికి 2–3 లీటర్ల బ్రహ్మాస్త్రం కలిపి పిచికారీ చేసుకోవాలి. దీన్ని ఆరునెలల వరకు నిల్వ ఉంచవచ్చు.

కషాయం తయారీలో జాగ్రత్తలు ముఖ్యం...

- వావిలాకు కషాయం తయారు చేసేటప్పుడు ముక్కుకు గుడ్డకట్టుకోవాలి. శరీరంపై పూర్తిగా బట్టలు ధరించాలి.
- పంట కాలంలో ఒకటి, రెండుసార్లు మాత్రమే అవసరాన్ని బట్టి పంటపై పిచికారీ చేయాలి. అలా కాకుండా ఎక్కువ సార్లు పిచికారీ చేసినట్లయితే పంటకు మేలు చేసే మిత్ర పురుగులు చనిపోయే ప్రమాదం ఉంది. వావిలాకు ద్రావణాన్ని తయారు చేసిన వెంటనే ఉపయోగించాలి. నిల్వ చేస్తే అది పనికిరాదు.

ఉపయోగాలు..

- వావిలాకులలో ఉండే కాస్టిసిన్ అనే ఆలక్లాయిడ్ క్రిమిసంహారకంగా పనిచేస్తుంది. ఈ కషాయాన్ని అన్ని పంటల్లో వచ్చే పురుగుల నియంత్రణకు పిచికారీ చేయవచ్చు.
- పంట తొలి దశలో(30–45 రోజులలో) సుమారు 100 లీటర్ల ద్రావణం ఒక ఎకరాకు సరిపోతుంది. పంట(60 నుంచి 80 రోజులు) మధ్య దశలో సుమారు 150 లీటర్ల ద్రావణం, పంట చివరి దశలో(90 నుంచి 120 రోజులు) 200 లీటర్లు ఎకరాకు సరిపోతుంది.
- వావిలాకు కషాయం వేరుశనగలో వచ్చే తామర పురుగు, మిరపలో వచ్చే ఆకుముడత, కూరగాయల పంటల్లో వచ్చే రసం పీల్చే పురుగుల నియంత్రణలో బాగా పనిచేస్తుంది.
- పది రోజుల వ్యవధిలో ఈ కషాయం రెండుసార్లు పంటలపై పిచికారీ చేయాలి. పురుగుల తొలిదశలో ఈ కషాయం అద్భుతంగా పనిచేస్తుంది.

ఎన్‌ఎంయూ ఆధ్వర్యంలో ఆందోళన

కడప అర్బన్ : ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కడప డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కడప డిపో సెక్రటరీ డీడీఎస్ మణి మాట్లాడుతూ ఈయూ నేతల పట్ల అధికారులు పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తూ కార్మికులను వేధిస్తున్నారని ఆరోపించారు. అధికారులు కార్మికులకు సరైన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆందోళనలో ఎన్ఎంయూ కడప డిపో కోశాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళనలో మాట్లాడుతున్న ఎన్‌ఎంయూ కడప డిపో సెక్రటరీ డిడిఎస్ మణి

జెడ్పీ హైస్కూలులో నీటి ట్యాంకులు ఏర్పాటు



హడావుడిగా నీటితొట్లను అమర్చుతున్న దృశ్యం

మైదుకూరు టౌన్ : మైదుకూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మరుగుదొడ్లు లేక విద్యార్థినులు పడుతున్న అవస్థలపై అక్కడి విద్యార్థినులు జిల్లా ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయడం, సాక్షిలో కథనం ప్రచురితం కావడంతో ప్రధానోపాధ్యాయురాలు స్పందించారు. మంగళవారం హడావుడిగా నీటి ట్యాంకులను తీసుకొచ్చి ఏర్పాటు చేయించారు. నీటి సౌకర్యం తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా ఉండేలా చూడాలని విద్యార్థినులు కోరుతున్నారు. రెండు 1000 లీటర్ల నీటి ట్యాంకులను ఏర్పాటు చేయడంతో పాటు పగిలిపోయిన పైప్‌లైన్‌ను మరమ్మతు చేసి మరుగుదొడ్లను శుభ్రం చేసి నీటిని అందించారు.

ఏటీఎం కార్డు మార్చేసి డబ్బులు డ్రా

రాజంపేట: ఏటీఎం సెంటర్‌లో డబ్బులు డ్రా చేసేందుకు వచ్చిన మహిళ వద్ద ఉన్న ఏటీఎం కార్డును మార్చే ఆమెడబ్బులు డ్రా చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రైల్వేకోడూరుకు చెందిన నీలమ్మ, గంగాధరం దంపతులు రెండు నెలల క్రితం రాజంపేట పట్టణానికి వచ్చారు. అమ్మవారిశాల ఎదురుగా ఉన్న ఏటీఎం సెంటర్‌లో డబ్బును డ్రా చేసేందుకు వెళ్లారు. అయితే అప్పటికే అక్కడ వేచి ఉన్న మోసగాడిని నీలమ్మ ఆశ్రయించారు. తన ఏటీఎం కార్డుతో డబ్బు డ్రా చేయించాలని కోరారు. మోసగాడు రూ.30వేలు డ్రా చేసి ఇచ్చాడు. అయితే ఇదే సమయంలో తిరిగి ఏటీఎం కార్డు ఇచ్చే సమయంలో కార్డును మార్చేశాడు. ఆ తర్వాత తన దగ్గర ఉన్న కార్డుతో ఆమె అకౌంట్‌లోని డబ్బును దర్జాగా డ్రా చేసుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత రైల్వేకోడూరులోని తమ ఖాతా ఉన్న బ్యాంకుకు వెళ్లి పరిశీలించుకుంటే అందులో డబ్బులేదని బ్యాంక్ సిబ్బంది చెప్పడంతో బాధితురాలు లబోదిబోమన్నారు. రాజంపేటలోని ఓ బ్యాంకు ఏటీఎంలో ఖాతాలోని డబ్బును డ్రా చేసుకున్నట్లు తెలుసుకున్నారు. ఈ విషయంపై బాధితురాలు రాజంపేట పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కేసీలో జల కళ



సిద్ధారెడ్డిపల్లె వద్ద జల కళతో కేసీ ప్రధాన కాలువ



మైదుకూరు వద్ద కడప కాలువలోకి దూకుతున్న వరద నీరు

ఇటీవల కురిసిన వరుస వర్షాలతో జిల్లాలోని కేసీ కాలువలు జల కళను సంతరించుకున్నాయి. కుందూ నదిలో వరద నీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తుండటంతో కుందూ నీటిని కేసీ కాలువలకు మళ్లించారు. జిల్లాలోని చెరువులను నింపుకునేందుకు నీటిని విడుదల చేశామని కేసీ కెనాల్ డీఈఈ జిలానీబాషా తెలిపారు. రాజోలి ఆనకట్ట నుంచి కుందూనదిలో 694 క్యూసెక్కుల నీరు పారుతుండగా, కేసీ ప్రధాన కాలువకు 462 క్యూసెక్కులు, పెన్నానదిలో 4,190 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందన్నారు. కేసీ కాలువలో 177 క్యూసెక్కుల నీరు పారుతున్నట్లు డీఈఈ చెప్పారు.

– చాపాడు

ఉక్కు పరిశ్రమ కోసం ఉద్యమిద్దాం

- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

కడప కోటిరెడ్డి సర్కిల్ : జిల్లాలో లక్ష మందికి పైగా నిరుద్యోగులకు ఉపాధిని కల్పించే ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ కోసం ఐక్యంగా ఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ ప్రాంతాన్ని విస్మరించాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకుండా తుంగలో తొక్కారన్నారు. రాయలసీమ ప్రాంతం గత మూడు సంవత్సరాలుగా తీవ్ర కరువును ఎదుర్కొంటోందని, అయినప్పటికీ ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా ఓట్లు, సీట్లు దృష్టితో చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అన్వేష్, వెంకటేశ్వర్లు, మున్సిపల్ యూనియన్ నాయకుడు చెన్నయ్య పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలి

● సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్

కడప రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇకనైనా వెనుకబడిన రాయలసీమతో పాటు మైనార్టీల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కోరారు. మంగళవారం స్థానికి వైవీ స్ట్రీట్‌లోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తరతరాలుగా రాయలసీమ ప్రాంతం వెనుకబడిపోయే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా అన్ని రంగాలకు చెందినవారికి ఆర్థిక సహాయం, ప్రభుత్వం పరంగా భరోసా లభించడంలేదన్నారు. అలాగే ఈ ప్రాంతాల్లోని మైనార్టీ వర్గాలు కూడా అన్ని రంగాల్లో వెనుకబాటు తనాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దుర్గమ్మ సన్నిధిలో రాహుకాల పూజలు

కడప కల్చరల్ : శ్రీ విజయదుర్గ ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో రాహుకాల పూజలు నిర్వహించారు. భక్తులు తొలుత అమ్మవారి మూలమూర్తిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రాహుకాల పూజలను ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణిభూషణశర్మ, భవానీ శర్మలు పూజా విధానాన్ని వివరించగా, భక్తులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

విలేకరులపై దాడి దారుణం

కడప కోటిరెడ్డిసర్కిల్ : జిల్లాలోని చెన్నూరు మండల సాక్షి, మరో పత్రిక విలేకరులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత గిరిజనుల హక్కుల పోరాట కమిటీ జిల్లా కార్యదర్శి రాజు అన్నారు. మంగళవారం స్థానిక తమ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విలేకరులు ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు సంధాన కర్తలుగా ఉంటారని తెలిపారు. అలాంటి వారిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. విలేకరులపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఈ దాడికి పురిగొల్పిన చెన్నూరు ఎస్ఐపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

టీడీపీది అప్రజాస్వామిక గెలుపు

కడప కోటిరెడ్డి సర్కిల్ : నంద్యాల ఉప ఎన్నికల్లో పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం జరిగిందని, తెలుగుదేశం పార్టీది నైతికంగా గెలుపు కాదని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బండి జకరయ్య అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి వల్లే తమ పార్టీ గెలిచిందని కడపలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. కోట్ల రూపాయల అవినీతితో డబ్బు వెదజల్లడమేగాక ఒకవైపు పోలీసులు, మరోవైపు అధికార యంత్రాంగంతో బెదిరింపులకు పాల్పడి గెలిచారని విమర్శించారు. ఎన్ఎస్‌యూఐ నగర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక ఉత్సవాలు

కడప రూరల్: శంకరాపురంలోని రాధాక్రిష్ణనగర్‌లో మంగళవారం స్థానిక నాయకులు పొట్టిపాటి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గణనాథుని10వ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో లడ్డును రూ.26,116లకు స్థానిక భక్తుడు దక్కించుకున్నారు. అనంతరం పొట్టిపాటి శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, రామక్రిష్ణ, నవీన్‌రెడ్డి, మోహన్, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో.... 11వ డివిజన్‌లోని మృత్యుంజయకుంటలో దేరంగుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో గంగాధర్‌రెడ్డి, విక్కీ, రవి, రామసుబ్బయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

స్థల ఆక్రమణకు అడ్డుకట్ట వేయాలి

కడప రూరల్ : ఇంటి స్థలం ఆక్రమణకు అడ్డుకట్ట వేయాలని చింతకొమ్మదిన్నె మండలం బీరంఖాన్ పల్లెకు చెందిన ఎస్. షంషాద్ తెలిపారు. మంగళవారం వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. తమకు చాలా ఏళ్ల క్రితం నుంచి ఊర్లో ఒక బోద కొట్టం ఉండేదన్నారు. కాగా తన పిల్లల చదువుల కోసం కొంతకాలంగా కడపలో నివాసం ఉన్నట్లుగా తెలిపారు. ఈ నేపథ్యంలో బీరంఖాన్ పల్లెలోని తన బోద కొట్టాన్ని కొంతమంది కూల్చి ఆ స్థలం ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

పారా లీగల్స్ వలంటీర్స్ ద్వారా ఉచిత న్యాయ సాయం... పారా లీగల్స్ వలంటర్ జి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ భూ ఆక్రమణలు, తగాదాలు తదితర సమస్యలు ఉన్నవారు పారా లీగల్స్ వలంటీర్ల ద్వారా నిరుపేదలు ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చన్నారు.



బాలవికాస్ స్కూల్లో సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు



హైదరాబాదు పబ్లిక్ స్కూల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హనుమంతరావు

దిగ్గజాలకు ఘన నివాళి

గిడుగు రామమూర్తి పంతులు, భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నగరంలో జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయా రంగాల్లో వారు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

తెలుగుభాష కన్నతల్లి లాంటిది

కడప ఎడ్యుకేషన్ : తెలుగుభాష కన్నతల్లిలాంటిదని దానిని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కేతు విశ్వనాథ రెడ్డి అన్నారు. గిడుగురామ్మూర్తి జయంతి సందర్భంగా కడపలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలుగుభాష అభివృద్ధికి గిడుగురామ్మూర్తి చేసిన సేవలు ఎనలేనివన్నారు. అనంతరం కేతు విశ్వనాథరెడ్డిని కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మస్తాన్‌సాహెబ్, అడిషినల్ ప్రిన్సిపల్ గుప్త, తెలుగు ఉపన్యాసకురాలు నీలవేణి, అధ్యాపకులు డాక్టర్ రామాంజులరెడ్డి, నారాయణస్వామి, శ్రీవాణి, సమత, శ్రీదేవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కేతు విశ్వనాథ రెడ్డి

నగరంలోని పలు పాఠశాలల్లో..

కడప ఎడ్యుకేషన్: మాతృభాష అభ్యున్నతికి బాల్యం నుంచే విద్యార్థులు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం పలు పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాలవికాస్, సాయివిజ్ఞాన్, మోంట్‌ఫోర్డ్, హైదరాబాదు, జెమ్స్ ఇంటర్ నేషనల్ హైస్కూళ్లతో పాటు పవన్ డీఎడ్ కళాశాల, మరియాపురం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలల్లో తెలుగుభాష వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగురామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగును రక్షించుకుందాం

కడప ఎడ్యుకేషన్: తెలుగు భాష రక్షణకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత, తెలుగు రక్షణ వేదిక ప్రధాన కార్యదర్శి విద్వాన్ గానుగపెంట హనుమంతరావు పిలుపునిచ్చారు. కడప ఎన్టీఆర్ సర్కిల్లో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు, వేమన సాహితీకళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ కళావతి చిన్నలక్ష్మి, మొల్ల సాహితీపీఠం కార్యదర్శి డాక్టర్ చంద్రప్రసాద్, రామానాయుడ పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఆదర్శం ధ్యాన్‌చంద్

కడప స్పోర్ట్స్ : ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని కేకేఆర్ అసోసియేషన్, ఆంధ్రాయూత్ అసోసియేషన్, ఖాన్ ఖా రిస్తా సంయుక్త ఆధ్వర్యంలో బృహద బ్లడ్‌బ్యాంక్ నందు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. కేకేఆర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. మన్సూర్‌అలీఖాన్, వైఎస్ఆర్‌సీపీ మైనార్టీసెల్ నగర కన్వీనర్ షఫీ, గల్ఫ్‌వైడ్ అధ్యక్షుడు బీహెచ్ ఇలియాస్, మహ్మద్‌అలీ బాగ్దాది, తారిఖ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో.. నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. ఎన్. సుబ్బనరసయ్య ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఎన్‌సీసీ అధికారి ఆర్. నీలయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



పుష్పగిరి విద్యాసంస్థల్లో జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు

పుష్పగిరి విద్యాసంస్థల్లో.. నగరంలోని చిన్నచౌకులోని పుష్పగిరి విద్యాసంస్థల్లో తెలుగుభాషా, జాతీయ క్రీడాదినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షుడు ఎం. వివేకానందరెడ్డి మాట్లాడారు. అనంతరం పలు పోటీల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్ : కడప వివేకానందనగర్‌లోని శ్రీసాయి విజ్ఞాన్ ఇంగ్లీస్ మీడి యం స్కూల్లో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మైథిలీ, డైరెక్టర్ భూపతిరాయల్ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళి అర్పించారు. అనంతరం వారు క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

మున్సిపల్ హైస్కూల్లో..

కడప స్పోర్ట్స్ : నగరంలోని మున్సిపల్ హైస్కూల్ (మెయిన్)లో మంగళవారం మేజర్ ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డ్వామా ఏపీడీ మోహిలిచెండు సురేష్, జిల్లా ఇంటాక్ కన్వీనర్ ఎలియాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వి. సుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, శ్రీనివాసులరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



మున్సిపల్ హైస్కూల్ మెయిన్‌లో ధ్యాన్‌చంద్, గిడుగు జయంతి వేడుకలు



పవన్ డిఎడ్ కళాశాలలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
   1) 1948 2) 1953
   3) 1955 4) 1956
2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
   ఎ) సమన్యాయ పాలన
   బి) ఏక పౌరసత్వం
   సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
   డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
   1) ఎ, బి 2) ఎ, బి, సి
   3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి
3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
   2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
   3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
   4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984
4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
   1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
   2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
   3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
   4) అత్యవసర అధికారాల వల్ల
5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
   1) ఆదేశిక సూత్రాలు
   2) సంక్షేమ సూత్రాలు
   3) ప్రాథమిక హక్కులు
   4) పౌరహక్కులు
6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
   1) సుప్రీంకోర్టు
   2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
   4) గ్రామసభ
7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
   1) లోక్‌సభను రద్దు చేయడం
   2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
   3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
   4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం
8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
   1) 142 2) 144
   3) 146 4) 147
9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
   1) షెడ్యూళ్లలో అంతర్భాగం
   2) భాగాల్లో అంతర్భాగం
   3) ఆర్టికళ్లలో అంతర్భాగం
   4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం
10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
    1) 1866 2) 1871
    3) 1884 4) 1862
11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
    1) ఒక నెల 2) మూడు నెలలు
    3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు
12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
    1) రాజ్యాంగబద్ధమైనవి
    2) సలహా సంఘాలు
    3) కార్య నిర్వాహక సంస్థలు
    4) శాసనపర సంస్థలు
13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
    1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
    3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
    4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో
14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
    1) రవీంద్ర వర్మ
    2) వి.టి. కృష్ణమాచారి
    3) ఎస్.ఎన్. ముఖర్జీ
    4) వరదాచారి అయ్యర్
15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
    1) అటార్నీ జనరల్
    2) యూపీఎస్సీ చైర్మన్
    3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
    4) ప్రధాన ఎన్నికల కమిషనర్
16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
    1) రెవెన్యూ 2) ఫైనాన్స్
    3) ప్రణాళిక శాఖ
    4) సాధారణ పరిపాలన శాఖ
17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
    1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
    2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
    3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
    4) పైవన్నీ
18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
    1) అటల్ బిహారీ వాజ్‌పేయి
    2) మన్మోహన్ సింగ్
    3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ
19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
    1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
    2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
    3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
    4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్
20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
    1) 1977 2) 1971
    3) 1989 4) 1991
21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
    1) రాంచీ 2) బిలాస్‌పూర్
    3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్
22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
    1) పుదుచ్చేరి 2) సిక్కిం
    3) గోవా 4) జమ్ము-కశ్మీర్
23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
    1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
    2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
    3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
    4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే
24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
    1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
    3) నార్వే 4) ఫ్రాన్స్
25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
    1) 1987, 2007 2) 1987, 2014
    3) 1997, 2014 4) 1997, 2007
26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
    1) రాజాజీ ఫార్ములా
    2) వేవెల్ ప్లాన్
    3) కేబినెట్ మిషన్ ప్లాన్
    4) మౌంట్ బాటెన్ ప్లాన్
27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
    1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
    3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ
28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
    1) 307 2) 309
    3) 314 4) 317
29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
    1) 1, 2 2) 1, 3
    3) 1, 4 4) 1
30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
    1) ఇంగ్లిష్, రాజస్థానీ
    2) కశ్మీరీ, ఉర్దూ
    3) సంస్కృతం, కొంకణి
    4) డోగ్రీ, సంతాలీ
31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
    1) 12 2) 13
    3) 14 4) 15
32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
    ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
    సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
    1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
    3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి
33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
    1) 1974, 1996 2) 1976, 1996
    3) 1974, 1998 4) 1976, 1998
34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
    2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
    3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
    4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15
35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
    1) పబ్లిక్ బిల్లులు
    2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
    4) పైవన్నీ
36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
    1) జి.ఎం.సి. బాలయోగి
    2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
    4) మనోహర్ జోషీ
37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
    1) ఏడాది 2) రెండేళ్లు
    3) మూడేళ్లు 4) అనిశ్చితం
38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
    1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
    3) అటల్ బిహారీ వాజ్‌పేయి
    4) చంద్రశేఖర్
39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
    1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
    3) జవహర్ లాల్ నెహ్రూ
    4) దేవెగౌడ
40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
    1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
    2) మైనారిటీలు అధికారం చేపట్టడం
    3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
    4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు
41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
    ఎ) లోక్‌సభ స్పీకర్
    బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
    సి) ఉపరాష్ట్రపతి
    డి) ఉప ప్రధానమంత్రి
    1) బి, డి 2) ఎ, బి
    3) ఎ, డి 4) డి
42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
    1) 1994 2) 2004
    3) 2008 4) 2010
43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
    1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
    3) సుమిత్రా మహాజన్
    4) సుష్మా స్వరాజ్
44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
    1) 134 2) 136
    3) 137 4) 138
45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
    1) చంపకం దొరై రాజన్ కేసు
    2) ఎ.కె. గోపాలన్ కేసు
    3) బెలా బెనర్జీ కేసు
    4) శంకరీ ప్రసాద్ కేసు
46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
    1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
    3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్
47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
    1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
    3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం
48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
    1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
    3) సి.జి. సోమయ్య
    4) ఎం.పి. శర్మ
49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
    1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
    3) కేరళ 4) బిహార్
50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
    1) 2010 2) 2011
    3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico



BANK
POs, Clerks
Special
Also useful for
Groups
& Other Exams

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



సెమీస్‌కు విశాఖ, తూర్పుగోదావరి

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల అండర్–16 క్రికెట్ పోటీల్లో విశాఖపట్టణం, తూర్పుగోదావరి జట్లు సెమీఫైనల్లోకి ప్రవేశించాయి. కేఎస్ఆర్ఎం మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో 54 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన నెల్లూరు జట్టు 71.5 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌట్ అయింది. తూర్పుగోదావరి బౌలర్లు సూర్యచైతన్య 6 వికెట్లతో విజృంభించాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన తూర్పుగోదావరి జట్టు 35 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసి విజయం సాధించింది. కాగా నెల్లూరు తొలి ఇన్నింగ్స్‌లో 140 పరుగులు చేయగా, తూర్పుగోదావరి జట్టు 141 పరుగులు చేసిన విషయం తెలిసిందే. 5 వికెట్ల తేడాతో విజయం సాధించిన తూర్పు గోదావరి సెమీఫైనల్‌కు చేరుకుంది.

విశాఖ విజయభేరి..

కేఓఆర్ఎం మైదానంలో నిర్వహిస్తున్న మరోమ్యాచ్‌లో విశాఖ జట్టు విజయభేరి మోగించింది. 210 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో



మ్యాచ్ జరుగుతున్న దృశ్యం

బరిలోకి దిగిన విశాఖ జట్టు మరో పది పరుగులు చేసి 81.4 ఓవర్లలో 220 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. జట్టులోని నితీష్‌కుమార్ 146 పరుగులు చేశారు. రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కృష్ణా జట్టు 47.2 ఓవర్లలో 102 పరుగులకే ఆలౌట్ ఓటమి పాలైంది. కాగా విశాఖ తొలి ఇన్నింగ్స్‌లో 88 పరుగులు చేయగా.. కృష్ణా 130 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో విశాఖ పుంజుకుని విజయం సాధించడం విశేషం.

పశ్చిమపై చిత్తూరు విజయం

వైఎస్ రాజారెడ్డి–ఏసీఏ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో పశ్చిమ గోదావరిపై చిత్తూరు జట్టు విజయం సాధించింది.

1 నుంచి సెమీఫైనల్ మ్యాచ్‌లు..

ఒంగోలు, పేరిచర్ల, నరసరావుపేటల్లో జరిగిన అండర్–16 అంతర్ జిల్లాల క్రికెట్ మ్యాచ్‌లలో కడప, అనంతపురం జట్లు సెమీఫైనల్‌కు చేరాయి. కడపలోని జరిగిన మ్యాచ్‌లలో విశాఖ, తూర్పుగోదావరి సెమీఫైనల్‌కు చేరాయి. కాగా సెప్టెంబర్ 1నుంచి 3వ తేదీ వరకు కడప నగరంలో తూర్పుగోదావరి, అనంతపురం జట్ల మధ్య ఒక సెమీఫైనల్ మ్యాచ్, వెంకటగిరి మైదానంలో నిర్వహించే మరో సెమీఫైనల్‌లో కడప, విశాఖ జట్లు తలపడనున్నాయి.

క్రీడాకారులకు ధ్యాన్‌చంద్ స్ఫూర్తి



క్రీడాకారులను సన్మానిస్తున్న వీసీ తదితరులు



కేక్ కట్ చేస్తున్న జిల్లా ఒలంపిక్ అడ్‌హక్ కమిటీ సభ్యులు



క్రీడా పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

కడప స్పోర్ట్స్

క్రీడాకారులకు భారత హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ స్ఫూర్తి అని ప్రతి క్రీడాకారుడు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా కడప నగరంలోని డీఎస్ఏ క్రీడా మైదానం నుంచి కృష్ణా థియేటర్ వరకు డీఎస్ఏ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని డీఎస్‌డీఓ ఉమా శంకర్ జెండా ఊపగా.. కడప నగరపాలక కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి జ్యోతి వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపిక్స్‌లో దేశానికి మూడు పతకాలు తీసుకురావడంలో ధ్యాన్‌చంద్ పోరాటపటిమ నేటి క్రీడాకారులకు స్ఫూర్తి దాయకం కావాలన్నారు. జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. సుభాన్‌బాషా, కోచ్‌లు పాల్గొన్నారు.

భారతరత్న ఇచ్చి గౌరవించాలి

కడప నగరంలోని అనాథబాలల వసతిగృహంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ చైర్మన్ తోటకృష్ణ, కన్వీనర్ ఒంటేరు శ్రీనివాసులరెడ్డి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యాన్‌చంద్‌కు ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించి గౌరవించాలని కోరారు. జిత్‌కునెడో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ మూర్తి, ఏపీ రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె. వెంకటేష్, కోచ్ రాజశేఖర్, దామోదర్‌రాజు, సాయిమహేష్ గ్రాఫిక్స్ అధినేత మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశం గర్వించే క్రీడాకారుడు ధ్యాన్‌చంద్

– ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి

వైవీయూ : దేశం గర్వించదగ్గ గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని వైవీయూ వీసీ అత్తిపల్లి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైవీయూ వ్యాయామశాఖ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ క్రీడాదినోత్సవంలో ఆయన ప్రసంగించారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె. చంద్రయ్య మాట్లాడారు. అనంతరం ఆలిండియా సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాణించిన విశ్వవిద్యాలయ క్రీడాకారులు నాగార్జున, రమణను సన్మానించారు. వైవీయూ ప్రిన్సిపాల్ ఆచార్య కె. సత్యనారాయణరెడ్డి, వైవీయూ క్రీడాబోర్డు కన్వీనర్ కె. రామసుబ్బారెడ్డి, చాన్‌బాషా పాల్గొన్నారు.

వైఎస్ఆర్ క్రీడా పాఠశాలలో..

వైఎస్ఆర్ క్రీడా పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టెప్ సీఈఓ మమత, జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. సుభాన్‌బాషా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడాపాఠశాల ప్రత్యేకాధికారి ఎ. నటరాజరావు, క్రీడా పాఠశాల చీఫ్ కోచ్ ప్రసాద్‌రెడ్డి, కోచ్‌లు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

కడప స్పోర్ట్స్ : భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ పోరాటపటిమను ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులు రాణించాలని డీఎస్‌డీఓ ఎం.ఎస్. ఉమాశంకర్, జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. సుభాన్‌బాషా కోరారు. మంగళవారం నగరంలోని డీఎస్ఏ క్రీడామైదానంలో క్రీడాపోటీల ముగింపు సమావేశం నిర్వహించారు. అనంతరం క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జిల్లా నుంచి జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులు ఎం. రామాంజినేయులు (కబడ్డీ), ఎస్.కార్తీక్‌కుమార్‌రెడ్డి (కబడ్డీ), ఎస్.నిసార్‌అహ్మద్‌అబ్దుల్ (ఖోఖో), సి.ఎస్. గౌస్‌అహ్మద్ (వెయిట్‌లిఫ్టింగ్), మేజర్ బాషా (వెయిట్‌లిఫ్టింగ్), లవకుమార్ (తైక్వాండో), కమలాకర్, ధనుష్ (హాకీ), హేమవతి (ఖోఖో)లను ఘనంగా సన్మానించారు. కోచ్‌లు గౌస్‌బాషా, షఫీ, అమృత్‌రాజ్, ఖాదర్‌మోహిద్దీన్, అన్సారీ, క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న అతిథులు



బచ్చుంపల్లె చెరువులో మంగళవారం వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న యువకులు



వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న జనం

బై బై.. గణేశా..

గ్రామోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్న జనం

వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన చవితి పందిళ్లలోని వినాయక విగ్రహాలను ఐదవరోజు మంగళవారం కూడా నిమజ్జనానికి తరలించారు. కడప నగర పరిధిలోని కేసీ కెనాల్, బచ్చుంపల్లె చెరువు తదితర ప్రాంతాలలో పోలీసుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు ఉదయం పూజలు నిర్వహించి మధ్యాహ్నం భారీగా అన్నదానాలు చేశారు. అనంతరం గణేశునికి జేజేలు పలుకుతూ ప్రత్యేక వాహనాలపైకి చేర్చి నిమజ్జనానికి తరలించారు. యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉల్లాసంగా పాల్గొన్నారు. 37వ డివిజన్‌లోని అక్కాయపల్లెలో గణేశుని విగ్రహాన్ని కార్పొరేటర్ పాకా సురేష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. - కడప కల్చరల్

వినాయకుడి లడ్డూకు వేలం పాట

కడప కార్పొరేషన్:

కడప నగరం చిన్నచౌకులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద విఘ్నేశ్వరుని లడ్డు రూ.91వేలకు అమ్ముడుపోయింది. మంగళవారం సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నెల్లూరు మస్తాన్‌రెడ్డి వేలంపాటలో ఈ లడ్డును సొంతం చేసుకున్నారు. మస్తాన్‌రెడ్డిని నగర మేయర్ కె.సురేష్‌బాబు అభినందించారు. ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డిని మేళతాళాలతో ఊరేగింపుగా అతని ఇంటివద్దకు తీసుకుపోయారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వామివారిని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కుండ్ల ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కడపలో స్వామి వారి లడ్డును మస్తాన్‌రెడ్డి తలపై ఉంచి ఊరేగిస్తున్న దృశ్యం

నందలూరులో..

నందలూరు : మండలంలోని నందలూరు పంచాయితీ పరిధిలోని నీలిపల్లిలో వినాయకుని వద్ద మంగళవారం నిర్వహించిన లడ్డు వేలంపాటలో అత్యధికంగా రూ.1.05లక్షలు పలికింది. అదే గ్రామానికి చెందిన ఉప్పుశెట్టి ఆదినారాయణ కుమారులు ఉప్పుశెట్టి సుధీర్, ఉప్పుశెట్టి పృధ్వీలు లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు.



గోపవరం మండలం కాలువపల్లెలో మంగళవారం వినాయకుడి లడ్డూకు వేలం పాట నిర్వహించారు. ఓబులమ్మ అనే మహిళ రూ.1.50 లక్షలకు లడ్డూను దక్కించుకుంది. - గోపవరం

తెలుగేదీ...?

తెలుగును విస్మరిస్తున్నారనడానికి ఈ చిత్రాలే ఉదాహరణగా నిలుస్తున్నాయి. దేశభాషలందు తెలుగు లెస్స అని గొప్పగా చెప్పకుంటున్నా.. ఆచరణలో మాత్రం పాటించడం లేదు. కడప నగరంలోని పలు కార్యాలయాలకు, అతిథి గృహాలకు ఆంగ్లంలోనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. వీటిని చూసిన వారు తెలుగుకు ఇచ్చే గౌరవం ఇదేనా.. అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తెలుగు అమలుకు కృషి చేయాలని భాషాభిమానులు కోరుతున్నారు. - ఫొటోలు: రమేష్ తీట్ల











ప్రారంభించేదెన్నడో..?

- ప్రారంభానికి నోచుకోని హాకీ అకాడమీ భవనం
- వృథాగా రూ. 6.50కోట్ల విలువైన ఆటల కేంద్రం
- ఆకతాయిల అడ్డాగా మారిన ఇండోర్ స్టేడియం
- క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వని ప్రభుత్వం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు



పులివెందుల రూరల్:

క్రీడలకు సంబంధించి ఏదైనా కార్యక్రమం జరిగిందంటే వక్తలు ముందుగా మాట్లాడేది 'విద్యతోపాటు క్రీడలలో రాణించాలి... క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్' ఉందంటారు. ఇది నిజమే. అయితే పులివెందులలోని హాకీ అకాడమీ, ఇండోర్ స్టేడియం గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- జిల్లాలోని హాకీ క్రీడాకారుల కోసం రూ.2.10 కోట్లతో 2013లో నిధులు మంజూరు చేయగా.. 2014 చివరి నాటికి హాకీ అకాడమీ భవనాలు పూర్తి చేశారు. అప్పటి నుంచి ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ఆర్అండ్‌బీ అధికారులు ఓ వాచ్ మేన్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని శాప్ అధికారులకు 25 సార్లు లేఖలు రాసినా స్పందన మాత్రం లేదు. ప్రస్తుత కలెక్టర్ బాబూరావు నాయుడు అయినా దృష్టి సారించి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

ఆకతాయిల అడ్డగా మారిన ఇండోర్ స్టేడియం:
ఆకతాయిలకు అడ్డగా ఇండోర్ స్టేడియం మారిపోవడంపట్ల క్రీడాకారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రూ.4.50కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టినా.. నిధుల కొరత కారణంగా పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి.

- ఇండోర్ స్టేడియం పనులు 2013లో ప్రారంభించారు. నిధుల కొరత కారణంగా 2014 చివరి నాటికి ఆగిపోయాయి. దాదాపు రూ.2.50కోట్ల నిధులతో స్టేడియం నిర్మించారు. ఫ్లోరింగ్ రూపు, మౌళిక వసతులకు మరో రూ.3కోట్లు అవసరం కానుంది.
- పులివెందుల నియోజకవర్గంలో క్రీడాకారులకు హాకీ అకాడమి, ఇండోర్ స్టేడియం ఏర్పాటుతో ఎంతో మేలు జరుగుతుందని ఆశించినా.. అవి వినియోగంలోకి రాకపోవడంపట్ల క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- ఈ అసంపూర్తి భవనాల వద్ద సాయంత్రం వేళలో తాగుబోతులు, ఆకతాయిలు తిష్ట వేస్తున్నారు. దీంతోపాటు రాత్రివేళలలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. పోలీస్‌స్టేషన్‌కు అర్ధకిలోమీటరు సమీపంలో ఉండే క్రీడా మైదానంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా.. పోలీసులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



నిధుల కొరత కారణంగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియం

క్రీడాకారుల ఆవేదన:
నియోజకవర్గంలో టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, బాస్కెట్ బాల్, హాకీతోపాటు ఇతర క్రీడలలో మంచి ప్రతిభ కల్గిన క్రీడాకారులు ఉన్నారు. అయితే వారు సాధన చేయడానికి స్టేడియం అందుబాటులో లేకపోవడంతో పోటీలలో పాల్గొనేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పులివెందులలో నిర్మించిన వాటిని వినియోగంలోకి తేవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

స్వాధీనం చేసుకోవాలని లేఖ రాసాం:
హాకీ అకాడమీ భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. స్వాధీనం చేసుకోవాలని దాదాపు 25 సార్లు శాప్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖలు రాసాం. అయినా స్పందించడంలేదు. ఇటీవలే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. - శ్రీనివాసులు, ఆర్అండ్‌బీ డీఈఈ, పులివెందుల

వెంటనే వినియోగంలోకి తేవాలి:
అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుని హాకీ అకాడమి, ఇండోర్ స్టేడియాలను వినియోగంలోకి తేవాలి. మాలాంటి క్రీడాకారులకు ఎంతో ఉపయోగం. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుని ప్రారంభించాలి.
- లావణ్య, హాకీ క్రీడాకారిణి, నల్లపురెడ్డిపల్లె



ప్రోత్సహిస్తే మరింత రాణిస్తా:
హాకీ క్రీడాకారులకు సరైన రీతిలో ప్రోత్సాహం లేదు. సాధన చేయడానికి అకాడమీ అందుబాటులో లేదు. దీని కారణంగా ఇతర ప్రాంతాల వారితో పోటీలలో మరింత దీటుగా రాణించలేకపోతున్నాం. అకాడమీ వినియోగంలోకి తేవాలి.
- రాంబాబు, హాకీ క్రీడాకారుడు, నల్లపురెడ్డిపల్లె



హనుమద్వాహనంపై శ్రీరంగడు



పులివెందుల్లో ప్రసిద్ధిగాంచిన శ్రీరంగనాథస్వామి ఆలయంలో నూలుపూజ పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం స్వామి వారు హనుమద్వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులచే ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజేష్ శర్మ విశేష పూజలు జరిపించారు. అనంతరం భక్తులు వనభోజన మహోత్సవంలో పాల్గొని ఆనందించారు. నేడు శ్రీరంగనాథస్వామి సింహ వాహనంపై భక్తులను దర్శనమివ్వనున్నారు. - పులివెందుల టౌన్

రేపటి నుండి మహాకుంభాభిషేకం

శ్రీరంగనాథస్వామి ఆలయ రాజగోపురం పునరుద్ధరించిన సందర్భంగా 31వతేదీ నుండి 3రోజులపాటు మహా కుంభాభిషేక మహోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 1వతేదీన బండలాగుడు పోటీలను నిర్వహించనున్నారు.

ముగ్గుల పోటీ



ఒంటిమిట్టలో ముగ్గుల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివేకనందానగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద మంగళవారం భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతితోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసాపత్రాలను అందచేశారు. మొదటబహుమతి విజయలక్ష్మీ, రెండవ బహుమతి స్వాతి, మూడవ బహుమతి జయలక్ష్మీ, నాల్గవ బహుమతి లతలు నిలిచారు. వీరికి నిర్వాహకులు వెండి కుంకమభరిణి బహుమతిగా అందచేశారు.
- ఒంటిమిట్ట (రాజంపేట)